ప్రజాశక్తి
గురువారం 19 సెప్టెంబర్ 2024
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

విశాఖ ఉక్కుపై.... అసత్య ప్రేలాపనలు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

'ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా'... ఈ సామెత కూటమి పార్టీలకు చెందిన అతి కొద్దిమంది నేతలకు వర్తిస్తుందన్నది వెల్లడైంది. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌పై బొలిశెట్టి అ'సత్య' పేలాపనలతో ఆయన తాజాగా కార్మికాగ్రహానికి గురైన వారిలో మొదటివరసలో నిలబడ్డారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో జనసేన పార్టీకి చెందిన బొలిశెట్టి సత్యనారాయణ పర్యావరణంపై గళం విప్పేవారిగా పేరుంది. ఐతే రాష్ట్రానికే తలమానికంగా నిలుస్తూ ఉత్తరాంధ్ర జీవనాడిగా వెలుగొందుతున్న 'వైజాగ్ స్టీల్‌ప్లాంట్'ను ప్రైవేట్, కార్పొరేట్‌ల గుప్పెట్లోకి వెళ్లకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్న కార్మికోద్యమంపై ఆయన తాజాగా కక్కిన విషంతో ఆయన హ్రస్వదృష్టి ఏమిటో తేటతెల్లమైంది. కేంద్రంలోని బిజెపి కార్మికుల పొట్ట కొట్టాలని చూస్తే ప్లాంట్ రక్షణ కోసం పోరాడుతున్న కార్మిక నాయకుల చెంపలపై కొట్టాలని బొలిశెట్టి వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరం. మోడీ, అమిత్ షాలను తాను ప్రభావితం చేసి స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని అధికారంలోకి వస్తే ఆపిస్తాను అని చెప్ప జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పార్టీలో ఉన్నవారెవ్వరైనా ఇలా బురదజల్లుతారా? అన్నది ప్రజల ప్రశ్న.

ఉద్యమం తీవ్రమౌతున్న దశలో అ'సత్య' వ్యాఖ్యలు...

స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించాలనుకునే, 100శాతం అమ్మాలనుకునే బిజెపి నిర్ణయాన్ని మార్చేందుకు జరుగుతున్న కార్మికోద్యమం కీలక దశలో బొలిశెట్టి సత్యనారాయణ ఈ అ'సత్యా'లను పలకడం ప్లాంట్ పరిరక్షణకు ఎలా దోహదపడుతుందో జనసేన నేతలే చెప్పాలి. కేంద్రం, రాష్ట్రంలోనూ కొత్తగా అధికారంలోకి వచ్చిన కూటమి పాలకులకు తగినంత (100 రోజులపాటు) సమయాన్ని ప్లాంట్ కార్మికులు, ఉత్తరాంధ్ర ప్రజలు ఇచ్చారు. అత్యధిక మెజారిటీలతో విశాఖ ఎంపీ, గాజువాక ఎమ్మెల్యే, మొత్తంగా ఉమ్మడి విశాఖ జిల్లానే గెలుచుకున్న కూటమి పార్టీల విజయసారధులంతా ఐక్యమై స్టీల్‌ప్లాంట్‌పై బిజెపి నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే విధంగా ప్రవర్తిస్తారని ప్రజలంతా ఆశగా చూస్తున్న తరుణంలో ఉద్యమాన్ని దెబ్బతీసే చర్యలకు దిగడం సమంజసమా? అసలు స్టీల్‌ప్లాంట్ సమస్య ఏమిటో వీరికి అర్థమయ్యిందా? 3 మిలియన్ టన్నుల నుంచి 4.3 మిలియన్ టన్నులకు సొంతంగానే స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తి సామర్థ్యాన్ని విస్తరణ చేసుకుని 7.3 మిలియన్ టన్నులకు ఎదిగింది. ఇదంతా కార్మికుల కృషి, పట్టుదల కాదా? ప్రైవేటీకరణ, అమ్మకం నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా ఒత్తిడి చేస్తామని కూటమి నేతలు చెప్పకుండా ప్లాంట్ సామర్థ్యం పెంచుతాం, యాజమాన్యాన్ని, కార్మికులను పనిచేయిస్తామనడంలో అర్థం ఉందా? అని కార్మికులు ప్రశ్నిస్తున్నారు.

100 రోజుల ఉత్సవం ఇక్కడ నుంచే చేయకపోగా...

కూటమి వచ్చి 100 రోజులైనందుకు ఉత్సవాలను స్టీల్‌ప్లాంట్‌పై మోడీ నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలాగ ఎందుకు చేయలేకపోయారు?. అసలు స్టీల్ ప్లాంట్ పుట్టడమే పోరాటాలతో పుట్టిందన్న సంగతి అధికారంలోకి వచ్చాక మరచి వ్యాఖ్యానాలు చేస్తున్నట్లు లేదూ..?

తొలి నుంచీ వైజాగ్ స్టీల్‌ప్లాంట్ స్థాపన కోసం జరిగిన ఉద్యమం (1960వ దశకం)లో 32 మంది ప్రాణ త్యాగాలు, పదుల సంఖ్యలో సిపిఎం వామపక్షాలకు

మిగతా 2లో..

పూడి జంక్షన్‌లో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి లోకనాథం

నిర్వాసితులకు శాశ్వత ఉద్యోగం కల్పించాలి

- ముఠా వర్కర్లను కార్మికులుగా గుర్తించాలి
- భద్రత పాటించని యాజమాన్యాన్ని జైల్లో పెట్టాలి
- సిపిఎం రక్షణ యాత్రలో పార్టీ జిల్లా కార్యదర్శి లోకనాథం

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

పరిశ్రమలకు భూములు కోల్పోయిన నిర్వాసిత కుటుంబాల్లో ఒకరికి పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం డిమాండ్ చేశారు. అనకాపల్లి జిల్లాలో ఫార్మా, సెజ్ కార్మికుల భద్రతకు సిపిఎం రక్షణ యాత్ర బైక్ ర్యాలీ బుధవారం మూడో రోజూ కొనసాగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం నేతృత్వంలో బైక్ ర్యాలీ నిర్వాసితులు, కార్మికులు, ఉద్యోగుల నివాసిత గ్రామాల మీదుగా సాగుతోంది. బుధవారం ఎన్ఎఒబి, వాడనరసాపురం, కొత్తపట్నం, కొండలదేవుడుపాలెం, వెంకయ్యపాలెం, గజిరెడ్డిపాలెం, లోవపాలెం, లాలం కోడూరు, పైలవానిపురం, పూడిమడక, పూడి జంక్షన్ మీదుగా ఎస్ఇజెడ్ కాలనీ చేరుకుంది. ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి అజశర్మ బైక్ ర్యాలీకి సంఘీభావం తెలుపుతూ గజిరెడ్డిపాలెం, పైలవాసపురంలో మాట్లాడారు. ఎన్ఎఒబి వద్ద లోకనాథం, జిల్లా కమిటీ సభ్యులు దేముడు నాయుడు, ఆర్.శంకరరావు, పార్టీ సీనియర్ నాయకులు నాయినిబాబు మాట్లాడారు. పూడి జంక్షన్‌లో ముఠా కార్మికులను ఉద్దేశించి లోకనాథం మాట్లాడుతూ, పరిశ్రమకు భూములు కోల్పోయిన నిర్వాసిత కుటుంబాల్లో ఒకరికి పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఠా కార్మికులను కంపెనీ కార్మికులుగా గుర్తించాలన్నారు. అసెన్షియా కంపెనీలో 17 మంది మృతికి, 38

మిగతా 2లో..

పిల్లల భవిష్యత్తు కోసం ఎన్‌పిఎస్ వాత్సల్య

వార్త 3లో..

ఏడాదిగా బకాయి ఉన్న జీతాలు చెల్లించాలి

వార్త 8లో..

నేటి నుంచి జాతీయ స్థాయి దివ్య కళా మేళా

వార్త 8లో..

బ్రాండిక్స్ కార్మికులకు తప్పిన పెను ప్రమాదం

వార్త 6లో..

బీచ్‌ను తిలకిస్తున్న హీరో నాగార్జున, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్

నగరంలో అక్కినేని నాగార్జున

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ప్రముఖ సినీ హీరో అక్కినేని నాగార్జున సినిమా షూటింగ్ కోసం విశాఖపట్నం వచ్చారు. బుధవారం సాయంత్రం పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా అక్కినేని నాగార్జున మాట్లాడుతూ, గుడివాడలో తన తండ్రి అక్కినేని నాగేశ్వరావు కట్టించిన కాలేజీలో చదివి ఉన్నతస్థాయికి చేరిన యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తమ కుటుంబానికి ఎంతో సహాయం చెయ్యటం, తమ కుటుంబ సభ్యులలో ఒకరిగా ఉండటం వల్ల అయనపై అభిమానంతో కలవటానికి వచ్చానని చెప్పారు. అక్కినేని నాగార్జునను కలసిన వారిలో డాక్టర్ కూటికుప్పల సూర్యారావు, ఆచార్య వి.బాల మోహనదాసు, పైడా కృష్ణప్రసాద్, నాగార్జున యూనివర్సిటీ మాజీ ఉపకులపతి ముర్రు ముత్యాలనాయుడు తదితరులు ఉన్నారు.

నేడు అన్నా క్యాంటీన్లు ప్రారంభం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : జివిఎంసి పరిధిలో ఉన్న 25 అన్న క్యాంటీన్లను గురువారం ప్రారంభించడానికి జివిఎంసి అధికారులు ఏర్పాట్లు చేశారు. 2018లో తెలుగుదేశం పాలనలో అన్న క్యాంటీన్లను ప్రారంభించి అమలు చేశారు. వీటికి ఆదరణ బాగానే ఉండేది. మధ్యాహ్నం, రాత్రి భోజనం కింద అన్నం 400 గ్రాములు, సాంబారు 120 ఎంఎల్, కూర 100 గ్రాములు, 70 గ్రాములు పెరుగు, 15 గ్రాముల పచ్చడి ఇవ్వాలని, అల్పాహారం కింద మూడు ఇడ్లీలు, సాంబారు 150 ఎంఎల్, చట్నీ 15 గ్రాములు ఇవ్వాలని, వారంలో మూడు రోజులు పూరి, ఉప్మా, పొంగలి ఇవ్వాలని నిర్ణయించి క్యాంటీన్లను తిరిగి ప్రారంభిస్తున్నారు. దక్షిణ నియోజకవర్గ పరిధిలోని కెజిహెచ్‌ఓపి గేటు, టర్నర్ చౌల్ట్రీ, పూర్ణా మార్కెట్ సమీపంలోని పండ్ల మార్కెట్ (జనతా బజార్) వద్ద మూడు అన్న క్యాంటీన్లు ఉన్నాయి. నిజానికి రాష్ట్రంలో ఈసరికే 100 వరకు అన్న క్యాంటీన్లు ప్రారంభం అయ్యాయి. ఉమ్మడి విశాఖ జిల్లాలో మాత్రం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు కారణంగా, వీటి ప్రారంభం జరగలేదు. బుధవారం నుంచి వీటిని ప్రారంభించాలని భావించారు. అనుకోని విధంగా ప్రభుత్వ ఆదేశాలతో గురువారం ప్రారంభిస్తున్నారు.

పర్యాటక అవార్డులకు దరఖాస్తులు

కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్

ప్రజాశక్తి-విశాఖపట్టణం : ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 27న అవార్డులు అందజేసేందుకు వీలుగా 2023- 24 సంవత్సరానికి అర్హులైన పర్యాటక రంగాల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎంఎన్. హరేంధిర ప్రసాద్ బుధవారం తెలిపారు. మొత్తం 38 విభాగాల నుంచి 41 అవార్డులకు దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తులను టూరిజం వెబ్‌సైట్ www.aptourism.gov.in నుంచి డౌన్లోడ్ చేసుకుని పూర్తి చేసిన తర్వాత ఎపి టూరిజం అథారిటీ, 5వ ఫ్లోర్, స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, ఆటోనగర్, విజయవాడ చిరునామాకు ఈ నెల 22లోగా అందజేయాలన్నారు.

ఉత్తమ హోటల్ (5 స్టార్, 4 స్టార్, 3 స్టార్), ఉత్తమ బడ్జెట్ హోటల్, బెస్ట్ వే సైడ్ ఎమినిటీస్, ఉత్తమ హరిత హోటల్, ఉత్తమ పర్యావరణ అనుకూల హోటల్, ఉత్తమ థీమ్ ఆధారిత రిసార్ట్, హోటల్లోని ఉత్తమ రెస్టారెంట్, ఉత్తమ థీమ్ రెస్టారెంట్, ఉత్తమ స్టాండ్-అలోన్ రెస్టారెంట్, ఉత్తమ చెఫ్, ఉత్తమ చెఫ్ (ఆంధ్రా వంటకాలు), ఉత్తమ స్టాండ్-ఒంటరి కన్వెన్షన్ సెంటర్, బెస్ట్ యూనిక్ టూరిజం ప్రాజెక్టు, టూరిస్టు డెస్టినేషన్ ఉత్తమ పౌర నిర్వహణ (పట్టణ, గ్రామీణ ప్రాంతాలు), ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటకాన్ని ప్రోత్సహించే ఉత్తమ జిల్లా (కలెక్టర్), ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ బీచ్, ఉత్తమ టూరిస్ట్ ఫ్రెండ్లీ రైల్వే స్టేషన్, సినిమా షూటింగ్ ఉత్తమ స్థానం, ఉత్తమ పర్యాటక అనుకూల విమానాశ్రయం, బెస్ట్ టూరిస్టు ఫ్రెండ్లీ బస్ స్టాండ్, స్థానిక పర్యాటక ప్రాజెక్టులు, టూరిజం ప్రాజెక్టు ఉత్తమ సమగ్ర అభివృద్ధి, ఉత్తమ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్, ఉత్తమ ట్రావెల్ ఏజెంట్, ఉత్తమ ట్రావెల్ ఏజెంట్ (బోటింగ్), ల్యాండ్, ఏరో, వాటర్ స్పోర్ట్స్ కోసం బెస్ట్ అడ్వెంచర్ ఇన్బౌండ్ టూర్ ఆపరేటర్ (డొమెస్టిక్), అత్యంత వినూత్నమైన ఇన్బౌండ్ టూర్ ఆపరేటర్ (దేశీయ), టూరిజాన్ని ప్రమోట్ చేస్తున్న బెస్ట్ ఎమర్జింగ్

మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

నిర్వాసితులకు శాశ్వత ఉద్యోగం కల్పించాలి

మంది గాయాలు పాలవడానికి కారణమైన యాజమాన్యాన్ని జైల్లో పెట్టకుండా ప్రభుత్వం, ఎమ్మెల్యే కాపాడుతున్నారని విమర్శించారు. యజమానుల నిర్లక్ష్యంతో జరిగిన ప్రమాదాల్లో కార్మికులు, ఉద్యోగులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమల్లో కార్మికులు, ఉద్యోగుల ప్రాణాలకు భద్రత కల్పించాలన్నారు. ప్రజలు అనారోగ్యంపాలు కాకుండా కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. భూగర్భ జలాలు కలుషితం కావడంతో తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. బైక్ ర్యాలీ సందర్భంగా అసెన్షియా కంపెనీలో మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ, కార్మికులు, ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు.

కనీస వేతనాలు లేవు

కనీస వేతనాలు ఇవ్వడం లేదని నాయకుల దృష్టికి వలస కార్మికులు తీసుకొచ్చారు. ఎన్ఎఒబి కాలనీలో తాగునీరు, కాలువలు, రహదారులు సరిగాలేవని తెలిపారు. గజిరెడ్డిపాలెంలో తాగునీటి సమస్య, పరిశ్రమల వాయు కాలుష్యంతో వాసన భరించలేక బాధపడుతున్నామని లాలం కోడూరు ప్రజలు తెలిపారు. ర్యాలీగా వెళ్లిన గ్రామాల్లో ముందుగా కార్యకర్తలు కరపత్రాలు పంచుతూ యాత్ర ప్రాధాన్యత చెబుతున్నారు. యాజమాన్య నిర్లక్ష్యం, ప్రభుత్వ ఉదాసీనత, యాజమాన్య అనుకూల విధానాలతో పరిశ్రమల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని నాయకులు సమావేశాల్లో వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.ప్రభావతి, ఎం.అప్పలరాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆర్.రాము, గంటా శ్రీరామ్, ఎ.రాజు సహా శివాజీ, సోమునాయుడు, వరలక్ష్మి, మాణిక్యం, లక్ష్మి, కర్రి అప్పారావు పాల్గొన్నారు.

పర్యాటక అవార్డులకు దరఖాస్తులు

ట్రావెల్ కంపెనీ, ఉత్తమ పర్యాటక విద్యా సంస్థ, రచన/ప్రచురణలో శ్రేష్టత, ఉత్తమ టూరిస్ట్ గైడ్, ఏపీ టూరిజంపై ఉత్తమ చిత్రం, ఉత్తమ పర్యాటక ప్రమోషన్ కొలేటరల్ పబ్లిసిటీ మెటీరియల్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యొక్క అత్యంత వినూత్న వినియోగం/ఉత్తమ టూరిజం వెబ్సైట్/పోర్టల్ ప్రమోటింగ్, ఆంధ్రప్రదేశ్ కళ, సంస్కృతి ద్వారా పర్యాటక ప్రచారం, ఎపి టూరిజాన్ని ప్రోత్సహించే ఉత్తమ బ్లాగర్/సోషల్ మీడియా ఇన్ఫులయెన్సర్ విభాగాలకు అవార్డులు అందజేయనున్నట్టు వివరించారు.

మన్యం ధీరుడు సినిమాను ఆదరించాలి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : సినిమా నిర్మాణంతో పాటు సత్యనారాయణ అల్లూరి సీతారామరాజు పాత్ర ధరించి, సినిమా తీయడం సాహసమే అని, ఈ సినిమాని అందరూ ఆదరించాలని రంగసాయి మీడియా అధినేత బాదంగిర్ సాయి కోరారు. విజెఎఫ్ ప్రెస్క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన్యం వీరుడు చిత్రం ట్రైలర్ అద్భుతంగా వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. వైజాగ్ చిన్న సినిమాలకు హబ్గా మారబోతుందన్నారు. మరిన్ని మంచి సినిమాలు సత్యనారాయణ నిర్దేశకత్వంలో రావాలని ఆశించారు.

నిర్మాత, అల్లూరి సీతారామరాజు పాత్రధారి ఆర్వివి.సత్యనారాయణ మాట్లాడుతూ, తాను ఇష్టపడి ఈ సినిమా తీసానన్నారు. విశాఖ నటులు జబర్దస్త్ అప్పారావుతో పాటు స్థానిక కళాకారులు ఇందులో నటించారన్నారు. సూపర్ స్టార్ కృష్ణ 50 ఏళ్ల క్రితం తీసిన అల్లూరి సీతారామరాజు సినిమా చూడని ఈ తరం కోసం ఈ సినిమా తీశామని తెలిపారు. అందరూ సినిమా చూసి ఆదరించి సినిమా ప్రయత్నానికి ప్రోత్సాహం ఇస్తారని ఆశిస్తున్నానన్నారు.

'ఉక్కు'పై అ'సత్య' పేలాపనలు...

చెందిన ఎమ్మెల్యే, ఎంపీలు, రాజ్యసభ సభ్యులు రాజీనామాలు చేసి సాధించుకుని స్థాపించుకున్న వైజాగ్ స్టీల్ప్లాంట్ చరిత్ర తెలియని హీనత ఈయనకే దక్కుతుందనడంలో ఎలాంటి సందేహం లేదన్న వాదన అన్ని తరగతుల్లోనూ తాజాగా వినిపిస్తోంది. తమ తమ రాజకీయాలతో నిమిత్తం లేకుండా విశాఖ స్టీల్ప్లాంట్ ఉద్యమానికి 1315 రోజులు (3ఏళ్లుగా) సిఐటియు, ఎఐటియూసి, ఐఎన్టియుసి, టిఎన్టియుసి సహా ఇంకా ప్లాంట్లోగల పలు ట్రేడ్ యూనియన్లు, బిజెపి మినహా రాజకీయ పార్టీలు స్టీల్ప్లాంట్ను 100శాతం అమ్మకానికి పెట్టిన దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పోరాడుతున్నారు.

బిజెపి పంచన చేరినంత మాత్రాన ఈ వ్యాఖ్యలు తగునా...

బిజెపికి అత్యంత ప్రీతిపాత్రమైన భాగస్వామిగా రాష్ట్రంలోని జనసేన పార్టీ, ఆ పార్టీ అధినేత పవన్కల్యాణ్ ఉన్న విషయం రాష్ట్రంలో ప్రజలకు తెలిసిన విషయమే. బిజెపి రాజకీయ విధానం దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నిటినీ అదానీ, అంబానీ ఇంకా దేశ, విదేశీ కార్పొరేట్లకు దారాదత్తం చేయడం. బిజెపి పంచన చేరిన జనసేన విధానం దీనికంటే భిన్నంగా ఉంటుందన్నది ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఏనాడో స్పష్టం చేశారు. కానీ సొంత పార్టీకి చెందిన నాయకుల వ్యాఖ్యలను తాజాగా ఖండించడం లేదంటే గతంలో ఈ రాష్ట్రంలో తమ ప్రత్యర్థి పార్టీ వైసిపి ఉండడం వల్ల స్టీల్ప్లాంట్ను జనసేన వ్యతిరేకించిందని కార్మికులు భావించక ముందే పవన్ స్పందించాల్సిన అవసరం ఉంది. ఇంకా కూటమి పార్టీలో ప్రధాన భాగస్వామి, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం 'నష్టాలొచ్చినప్పుడల్లా బెయిలవుట్లు ఇచ్చి నడిపిస్తామా? అర్థం చేసుకోవాలి. అంటూ హితవు పలికేందుకు చూడడం చూస్తే... ఏ గూటి చిలకలు ఆ గూటి పలుకులే పలుకుతాయి అన్న మాటలకు తార్కాణం కనిపిస్తోంది.

బొలిశెట్టి బహిరంగ క్షమాపణ చెప్పాలి

విశాఖ కలెక్టరేట్ : స్టీల్ప్లాంట్ పరిరక్షణ ఉద్యమంపైనా, నిరాహార దీక్షల శిబిరాలపైన జనసేన విశాఖ జిల్లా నాయకుడు బొలిశెట్టి సత్యనారాయణ తీవ్ర అవమానకర, అభ్యంతరకర వ్యాఖ్యలు చేసారని, దీనిని విశాఖ జిల్లా అఖిలపక్ష, కార్మిక, ప్రజా సంఘాల జెఎసి తీవ్రంగా ఖండించింది. విశాఖ జగదాంబ సమీపంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో బుధవారం జెఎసి చైర్మన్ ఎం.జగ్గునాయుడు అధ్యక్షతన మీడియా సమావేశంలో జెఎసి నాయకులు మాట్లాడారు. యూనియన్లు దొంగ ఉద్యమాలు చేస్తున్నాయని, శిబిరాలు పేరుతో దుకాణాలు తెరిచాయని బొలిశెట్టి చేసిన ఆరోపణను తప్పుపట్టారు. దుకాణాలా! త్యాగాల శిబిరాలా అన్నది కోవిడ్ సమయంలో ఆయన దీక్షా శిబిరంలో పాల్గొంటే తెలిసేదన్నారు. ఇవి దొంగ ఉద్యమం అంటే దీనిలో పాల్గొంటున్న ప్రజలను కూడా అవమానించడమేనన్నారు. ఉద్యమాన్ని, ఉద్యమ కారులను అవమానించిన బొలిశెట్టి సత్యనారాయణ భేషరతుగా ప్రజలకు క్షమాపణ చెప్పాలని జెఎసి నాయులు డిమాండ్ చేశారు. కార్మిక సంఘాలు, నాయకులు స్టీల్ప్లాంటు ప్రయివేటీకరణకు అంగీకరించారని బొలిశెట్టి తీవ్ర వ్యాఖ్యలు చేశారని, అంగీకరించిన యూనియన్లు, నాయకుల పేర్లను బహిరంగ పరచాలని డిమాండ్ చేశారు. పేర్లు ప్రకటించకపోతే బొలిశెట్టి ముద్దాయి అవుతారని పేర్కొన్నారు. నరేంద్రమోడీ, అమిత్ షా వద్ద పలుకుండి ఉన్న పవన్ కల్యాణ్ స్టీల్ప్లాంట్ అమ్మకాన్ని ఆపించాలని, సెయిల్లో విలీనం చేయించాలని, పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిపించే చర్యలు చేపట్టి జనసేన తన బాధ్యతను నిర్వర్తించాలని జెఎసి నాయకులు డిమాండ్ చేశారు.

మహేంద్ర థార్ రోక్స్ విడుదల

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ మహేంద్ర నూతన వాహనం థార్ రోక్స్ను బీచ్ రోడ్లోని పార్క్ హోటల్లో బుధవారం ఆవిష్కరించారు. సుందరం మాస్టర్ ఫేమ్ డైరెక్టర్ సంతోష్ కల్యాణ్ వాహనాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దూర ప్రాంత ప్రయాణాలకు కుటుంబ సమేతంగా వెళ్లేందుకు ఈ వాహనం అనువుగా ఉంటుందని తెలిపారు. మహేంద్ర ఏరియా సేల్స్ మేనేజర్ అంకిత్ మిశ్రా మాట్లాడుతూ మహేంద్ర థార్ విభాగంలో ఇప్పటివరకు 1.6 లక్షల వాహనాలు అమ్మకాలు జరిగినట్లు తెలిపారు. ఐదు డోర్లు కలిగి, మొట్టమొదటిసారిగా సన్ రూఫ్తో ఉందని తెలిపారు. మైలేజీ 12.4 నుంచి 15.2 కిలోమీటర్ల మధ్య వస్తుందని వివరించారు. ఎక్స్ షోరూం ధర 16 లక్షల నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. కార్పొరేట్ మేనేజర్ ఎస్వీఎస్ రావు, మార్కెటింగ్ మేనేజర్ పవన్ సాయి కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఈస్ట్ ఎసిపిగా లక్ష్మణమూర్తి

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : 1995 బ్యాచ్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన లక్ష్మణమూర్తి విశాఖ ఈస్ట్ ఎసిపిగా నియమితులయ్యారు. ఎస్ఐగా టాస్కఫోర్సులు చేసిన ఆయన తర్వాత సిఐగా త్రీటౌన్, పెందుర్తి, పిఎం.పాలెం, భీమిలి, ఇంటిలిజెన్స్లో, అనకాపల్లి స్పెషల్ బ్రాంచ్లో పనిచేశారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్, విజయవాడ
యఫ్.ఏ. నెం. 91/2024

బిట్వీన్:
శ్రీ అశ్వని కుమార్ గుప్తా... అప్పిల్లెంట్/కంప్లయినెంట్
అండ్
ది న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్
మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్/ఆపోజిట్ పార్టీ

నోటీసు

టు:
R-3: **కెవాల్ రోడ్డు కారియర్**, రిప్రజెంటెడ్ బై ఇట్స్ మేనేజర్, పురుషోత్తపురం, శ్రీకాకుళం-532312
R-4: **M/s. భారతి అసోసియేట్స్ అండ్ ఏజన్సీస్**, రిప్రజెంటెడ్ బై ఇట్స్ ఇన్వెస్టిగేటర్ శ్రీ వి. సత్యనారాయణమూర్తి, డోర్ నెం.22-71-30 చట్రజు వీధి, యస్.కె.యం.యల్ గుడి దగ్గర విశాఖపట్నం-530 001.

పై అప్పిల్లెంట్/కంప్లయినెంట్ శ్రీ అశ్వని కుమార్ గుప్తా గారు మహారాజశ్రీ డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ కమీషన్ -I, విశాఖపట్నంలో C.C.75/2022 ఇచ్చిన తీర్పు పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్, విజయవాడలో(I.A.892/2024 passed order) ప్రకారం పైనెంబరు అప్పీలు F.A.91/2024 దాఖలు చేసియున్నారు. సదరు అప్పీలులో మీయొక్క హాజరు కొరకు **తేది.30-09-2024** వాయిదా అయివున్నది. కావున పైతెలిపిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్, అశోక్నగర్, విజయవాడ నందు **తేది.30-09-2024 ఉ॥గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగాగానీ లేదా మీతరుపున న్యాయవాది గారి ద్వారా గాని హాజరై మీయొక్క అభ్యంతరములు, ఆక్షేపణలు తెలియపర్చవలెను. లేనియెడల పై అప్పీలు మీపరోక్షమందు తీర్మాణించెదరని ఇందు మూలంగా మీకు తెలియజేయడమైనది.

(By Order of the Hon'ble Commission)
MANNE HARI BABU & A.K. KALPANA
Advocates, Vijayawada. **Cell: 94404 32681**

IN THE HON'BLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S. 819/2023

Between:
State Bank of India, **SME Centre**
Visakhapatnam,
Rep. by its Manager ...Plaintiff
And:
M/s. Sah Dental Material Suppliers, Rep. by its Prop. Sushila Devi & another ...Defendants

SUMMONS

To,
Defendant No.2:
Sushila Devi,
W/o.Dinesh Kumar Sah,
Prop. of M/s. Sah Dental Material Suppliers, R/at D.No.65-1-190/B, Ambedkar Colony, Sriharipuram, Near Likhita Theatre, Malkapuram, Visakhapatnam-530011.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **03-10-2024** for your appearance on that day at **10:30 A.M.**, you should appear before the aforesaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
K. VEDAVATHI,
Advocate
Balaji Nagar, Siripuram,
Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.P. 31/2024

Between:
Tammineni Lakshmi, W/o. Vagannaidu, Hindu, aged 52 years, Cloth Business, R/at D.No.36-94-262/35, Ambedkar Estate, Kancharapalem, Visakhapatnam ...**Petitioner**
And:
R-1: Puthi Sanyasi Rao, S/o. Varahalu, Hindu, aged about 60 years, R/at D.No.36-94-264/3/2, Ambedkar Estate, Kancharapalem, Visakhapatnam.
R-2: Kamisetti Uma, W/o. K.Srinu, Hindu, aged about 28 years, R/at D.No.36-94-261/36, Ambedkar Estate, Kancharapalem, Visakhapatnam.
R-3: Kanithi Tejaramma, W/o. Appa Rao, Hindu, aged about 50 years, R/at D.No.36-98-8, Kapparada, Kancharapalem, Visakhapatnam.
R-4: N.Lakshmi, W/o. Venkata Rao, Hindu, aged about 50 years, R/at D.No.36-94-337, Ramji Estate, Kancharapalem, Visakhapatnam.
R-5: Gandham Raja Sekhar, S/o. Narayana, Hindu, aged about 40 years, R/at D.No.36-94-264/1, Ambedkar Estate, Kancharapalem, Visakhapatnam.
R-6: Kandukuri Aruna, W/o. Simhachalam, Hindu, aged about 50 years, R/at D.No.36-94-265, Ambedkar Estate, Kancharapalem, Visakhapatnam.
R-7: Bojja Mangamma, W/o. Lakshmana Rao, Hindu, aged about 68 years, R/at D.No.36-94-262/5, Ambedkar Estate, Kancharapalem, Visakhapatnam.
R-8: Nookala Atchiyyamma, W/o. Late Appa Rao,Hindu, aged about 60 years, R/at D.No.36-94-261/36, Ambedkar Estate, Kancharapalem, Visakhapatnam.
R-9: M.Geetha, W/o. Naidu, Hindu, aged about 28 years, R/at D.No.36-94-262/35, Ambedkar Estate, Kancharapalem, Visakhapatnam.
R-10: G. Mahesh, S/o. Narasinga Rao, Hindu, aged about 30 years, R/at D.No.36-95-87, Kapparada, Kancharapalem, Visakhapatnam.
R-11: K. Prakash, S/o. Suryanarayana, Hindu, aged about 50 years, Rest -do-
R-12: Ambapi Lakshmi, W/o. (late)Ambapi Venkata Rao, Hindu, aged about 52 years, R/at D.No.36-94-263, Ambedkar Estate, Kancharapalem, Visakhapatnam ...**Respondents**

GENERAL NOTICE

The public are hereby informed that the above petitioner filed the above I.P. 31/2024 on the file of the Hon'ble II Addl. Senior Civil Judge Court at Visakha patnam to declare her as an insolvent and the matter stands posted to **04-10-2024** for hearing. So public are hereby informed that any objections can be raised in the above case before the above mentioned Hon'ble Court on **04-10-2024** either in person or through an Advocate at **10:30 A.M.**

(By Order of the Hon'ble Court)
SURAMPUDI SRINIVASA RAO,
Advocate
Visakhapatnam, Cell: 9396444445

మహారాజశ్రీ చోడవరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 4/2009 in E.P. 31/2023

బిట్వీన్:
చిరికి కళ్యాణం . . . **DHR**
మరియు:
బోజంకి దేముడు **(Died)** వగైరాలు . . . **JDRS**

To
JDR-3 : బోజంకి దేముళ్లు, తండ్రి లేటు దేముడు, హిందూ, సేత్యం సా॥ ఆనందపురం గ్రామం, కె.కోటపాడు మండలం, అనకాపల్లి జిల్లా.
JDR-4: బోజంకి రామచంద్రరావు, తండ్రి లేటు దేముడు, హిందూ, సా॥ఆనందపురం గ్రామం, కె.కోటపాడు మండలం, అనకాపల్లి జిల్లా.

పై నెంబరు అమలు బాకీ రాబట్టు నిమిత్తం DHR మీ పైని పై నెంబర్ను అమలు పిటీషను దాఖలు చేసియున్నారు. కావున మీరు స్వయంగా గాని, వకీలుగారి ద్వారా గాని పై కోర్టులో **తేది 23-10-2024దీని ఉదయం గం. 10-30లకు** హాజరుఅయి మీకు ఎట్టి ఆక్షేపణలు ఉన్ననూ తెలియపర్చుకోవలెను. లేనియెడలా పై నెంబరు అమలు పిటీషను, మీ పరోక్షమందు తీర్మానించబడును అని యిందుమూలంగా తెలియజేయడమైనది.

P.PRAKASA RAO,
Advocate
చోడవరం Chodavaram-531 036
తే:18-9-24 Cell : 94410 19918

IN THE HONOURABLE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE COURT AT ANAKAPALLE
O.S.126 of 2024.

Between:
Madapala Ganesh ... Plaintiff.
And:
1. Pilla Vijaya Lakshmi.
2. Pilla Rohitha . . . Defendants.

To,
D1) Pilla Vijaya Lakshmi
W/o. late Nageswararao, Hindu, aged about 38 years, house wife, residing at Quarter No. 52/D, Railway Quarters, Near Anakapalle Railway Station, Anakapalle, presently at Dassari gedda Road,
D2) Pilla Rohitha
D/o. Late Nageswarao, Hindu, aged 20 years, rest do.

SUIT SUMMONS.

The Plaintiff has filed the above suit for recovery of amount with subsequent interest due under a promissory note and the above suit stands posted to **dt.01-10- 2024** for yours appearance. Hence you are here by directed to appear either personally or through your counsel on that day before the above court, and if you fail to appear on or before **10.30 A.M. on Dt. 01-10-2024** the matter will be proceeded in your absence.

P.A.NARASIMHAM,
Advocates, Anakapalle.
Anakapalle, Cell : 92466 33373.
Dt.18-9-2024.

✆ 2573333, Max : 86287

విశాఖపట్నం స్టీల్ప్లాంట్ ఉద్యోగుల సహకార పొదుపు మరియు పరపతి సంఘం లిమిటెడ్
రి.నెం. బి-1918 : : ఉక్కునగరం, విశాఖపట్నం-530 032

60/ఎజియం/2024-25/1 తేది : 13-09-2024

మహాజనసభ నోటీసు

విశాఖపట్నం స్టీల్ప్లాంట్ ఉద్యోగుల సహకార పొదుపు మరియు పరపతి సంఘం లిమిటెడ్ (రిజష్టర్ నెం.బి.1918) యొక్క **60వ సర్వసభ్య సమావేశము (General Body)** తేది **27-09-2024** (శుక్రవారం) సా॥ **6.00** గం॥లకు **స్టీల్ క్లబ్, ఆడిటోరియం, సెక్టార్-1, రష్యన్ కాంప్లెక్స్, ఉక్కునగరంలో** జరుగును.

చర్చనీయాంశాలు :

1. అధ్యక్షులవారి ప్రారంభ ఉపన్యాసము / President's Inaugural Speech.
2. మరణించిన సభ్యులకు "సంతాప తీర్మానం" / Tribute to the deceased members.
3. 2023-24 సంవత్సరము యొక్క కార్యదర్శి నివేదిక ఆమోదించుట.
   Approval of the Secretary's Report for the Year 2023-24
4. 2023-24 సంవత్సరము యొక్క వార్షిక లెక్కలను ఆమోదించుట.
   Adoption of Annual Accounts for the year 2023-24
5. 2023-24 సంవత్సరము సవరించిన బడ్జెట్ను ఆమోదించుట.
   Approval of Revised Annual Budget for the year 2023-24
6. 2023-24 సంవత్సరము యొక్క లాభాలను బైలా ననుసరించి పంపిణీ చేయుట.
   2023-24 Profit Allocation as per Bye-laws
7. 2024-25 సంవత్సరము యొక్క వార్షిక లెక్కలను ఆడిట్ చేయుటకు ఆడిటర్ను నియమించుట కొరకు.
   Appointment of Auditor for conducting Audit for the Financial Year 2024-25
8. ప్రతిపాదించిన బైలాస్ సవరణలను చర్చించి ఆమోదించుట. (ప్రతి నెల సభ్యుల TD, VTD మరియు RBF మొత్తాలను నెలవారి loan వాయిదాకు మళ్ళించడం ద్వారా పేస్లిప్ నందు loan రికవరి ఆపుచేయడం కోసం).
   Discussion on proposed Bye-law amendments for approval. (For adjustment of TD, VTD & RBF amounts towards monthly loan recoveries to stop loan recoveries through Pay Slip)
9. స్టీల్ప్లాంట్ యాజమాన్యం సంఘ సభ్యుల జీతం నుండి రికవరీ చేసిన మొత్తాలు సంఘానికి ఆలస్యంగా చెల్లించడంపై చర్చ.
   Discussion on late remittance of members salary recoveries to the society by VSP Management.
10. అధ్యక్షులవారి అనుమతితో ఇతర అంశములపై చర్చించుట.
    Any other matter with the permission of the Chairman

కావున గౌరవ సభ్యులందరూ తప్పనిసరిగా మహాజన సభకు హాజరై సభను జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము.

Full details available in "THRIFT WEBSITE" పూర్తి వివరాలు త్రిఫ్ట్ వెబ్ సైట్లో లభ్యమగును.

ఉక్కునగరం
తేది : 13-09-2024

D.S.R.C. MURTHY
Secretary

మహారాజశ్రీ గౌరవనీయులైన అదనపు సీనియర్ సివిల్ జడ్జి కమ్ అదనపు చీఫ్ జుడిషియల్ మేజిస్ట్రేట్, గాజువాక
I.A.No. 6/2018 O.S. No. 331 / 2015

బిట్వీన్:
పెద్దు లక్ష్మి రాధిక . . . వాది
అండ్:
కొరుపోలు నారాయణరావ్ వగైరాలు . . . ప్రతివాదులు

ప్రతివాదులకు నోటీసు

(1) కొరుపోలు భవాని, W/o.నారాయణరావ్ R/at డో.నెం.5-77-33, పాతగాజువాక, విశాఖపట్నం-26
(2) కొరుపోలు ఉమ, D/o.నారాయణరావ్ R/at డో.నెం. 5-77-33, పాతగాజువాక, విశాఖపట్నం-26
(3) కొరుపోలు ధనకుమార్, S/o. నారాయణరావ్ R/at డో.నెం. 5-77-33, పాతగాజువాక, విశాఖపట్నం-26.

ఇందుమూలంగా మీకు తెలియజేయునది ఏమనగా పైకేసులో ప్రతివాదులైనా మీ హాజరు నిమిత్తం **తే:25-09-2024** వాయిదా వేసినారు. కావున యీ ప్రకటన నోటీసుగా భావించి పై తేదీన పై కోర్టు వారి ఎదుట **ఉదయం గం. 10-30లకు** స్వయంగా గాని ప్లీడరు ద్వారా గాని హాజరై వాదనలు చేసుకోవలెను. లేనిచో పై కేసులో మీకు వాదన లేదని భావించి మీ పరోక్షమున తీర్మానించడమగును.

A.V.LENIN, Advocate
Road No. E, Chaitanya Nagar,
Gajuwaka, Visakhapatnam.
Cell : 9666108999

నేడు సీతారాం ఏచూరి సంతాప సభ

ప్రజాశక్తి -గాజువాక : సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాపసభను ఈనెల 19న గురువారం సాయంత్రం ఐదు గంటలకు, బిహెచ్‌పివి టౌన్‌షిప్ పోస్టాఫీస్ దగ్గర నిర్వహిస్తున్నట్లు, భెల్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ప్రధాన కార్యదర్శి జిటిపి ప్రకాష్, నాయకులు ఎస్.జగన్నాథరావు తెలిపారు.. ఈ సంతాప సభకు కార్మికులు, ఉద్యోగులు, అభిమానులు పెద్దసంఖ్యలో హాజరు కావాలని కోరారు.

గుర్తించిన సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - భీమునిపట్నం : జివిఎంసి మూడోవార్డు రెల్లివీధిలో గుర్తించిన సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కారానికి కృషి చేస్తానని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు స్పష్టం చేశారు. బుధవారం వార్డు పర్యటన చేశారు. ఈ సందర్భంగా రెల్లి వీధి జివిఎంసి ప్రాథమిక పాఠశాల ఆవరణలో మరమ్మతుకు గురైన అనేక ఆట వస్తువులు, పైలెట్ వాటర్ స్కీమ్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడాన్ని గుర్తించారు. తాగునీటి కుళాయిలు కొన్ని మరమ్మతుకు గురైనట్లు స్థానికులు ఆయన దృష్టికి తెచ్చారు. రెల్లి వీధి సమస్యలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పార్టీ స్థానిక నాయకులు జె మురళి, తిరుపతిరావు పాల్గొన్నారు

నార్త్ ఎసిపిగా అప్పలరాజు

ప్రజాశక్తి -మధురవాడ: నార్త్ సబ్ డివిజన్ ఎసిపిగా ఎస్. అప్పలరాజు బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్‌జోన్ పరిధిలో నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. గతంలో విశాఖలోని పలు స్టేషన్లలో సిఐగా విధులు నిర్వహించిన అనుభవం అప్పలరాజుకు ఉంది.కాగా ఇక్కడ పనిచేసిన ఎసిపి సునీల్ రాష్ట్ర పోలీస్ కార్యాలయానికి బదిలీ అయ్యారు.

దాడిలో గాయపడిన మహిళకు పరామర్శ



బాధితురాలిని పరామర్శిస్తున్న బిసి సంఘం నేతలు

ప్రజాశక్తి-పెందుర్తి : జివిఎంసి 92వ వార్డు బంటకాలనీలో పి.ఎల్లమ్మ అనే మహిళపై వెంకట్ వ్యక్తి రాయితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. ఘటన విషయం తెలుసుకున్న విశాఖ జిల్లా తూర్పు కాపు సంఘం అధ్యక్షులు ఎవి రమణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సన్యాసిరావు, సంఘ సభ్యులు టి.నానాజీ, జి.సన్యాసిరావు, సిపిఎం జోన్ కార్యదర్శి బి రమణి, ఐద్వా నాయకురాలు బి. అనంతలక్ష్మి, లక్ష్మీచ సిపిఐ నాయకులు ఆర్ శ్రీనివాసరావుచ రాంబాబుచ కాంగ్రెస్‌పార్టీ అనకాపల్లి జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు విన్నకోట రాము తదితరులు వచ్చి బాధితురాలిని పరామర్శించారు ఈ సందర్భంగా ఎవి.రమణయ్య మాట్లాడుతూ మహిళపై దాడి చేయడం దుర్మార్గమన్నారు. విషయాన్ని అవసరమైతే హోంశాఖ మంత్రి అనిత దృష్టికి తీసుకెళతామన్నారు.

మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యం

ప్రజాశక్తి -గాజువాక: మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేయడంతోపాటు మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని జాతీయ మత్స్యకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోసా అప్పలరాజు తెలిపారు. బుధవారం గాజువాక గణేష్‌నగర్ కమ్యూనిటీ హాలులో సంఘం జిల్లా అధ్యక్షుడు గంటా అబ్బాయి ఆధ్వర్యంలో నిర్వహించిన సంఘం ప్రతినిధుల సమావేశంలో అప్పలరాజు మాట్లాడుతూ చేపల వేటపైనే ఆధారపడి జీవిస్తున్న మత్స్యకార కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే ఉద్దేశ్యంతో వారి సమస్యలను దశల వారీగా పరిష్కరించేందుకు సంఘం కృషి చేస్తుందన్నారు. జిల్లాలోని మత్స్యకారులంతా ఒకతాటిపైకి తీసుకొచ్చి, ఐక్యతతో పనిచేసి, సంఘం బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం నూతన జిల్లా అధ్యక్షుడు గంటా అబ్బాయిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చింతకాయల ముత్యాలు, పిక్కి కొర్లయ్య, సూరాడ రాజు, ఆర్జిల్లి దాసు, జగన్నాథరావు పాల్గొన్నారు..

ఉక్కు డిజిఎం రాధికకు ఆత్మీయ సత్కారం

డిజిఎం రాధికను సత్కరిస్తున్న కార్మికసంఘాల నేతలు

ప్రజాశక్తి-ఉక్కునగరం : ప్రతిష్టాత్మకమైన జెండర్ డైవర్సిటీ అవార్డు అందుకున్న స్టీల్‌ప్లాంట్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (హెచ్‌ఆర్) డి. రాధికకు ఆత్మీయ సత్కారం లభించింది. బుధవారం ఉక్కు కోక్‌ఓవెన్ విభాగంలో ప్రత్యేక కార్యక్రమంలో విభాగ కార్మిక సంఘాల నేతలు రాధికను శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. ఎఐటియుసి ఉపాధ్యక్షులు తాండ్ర కనకరాజు అధ్యక్షతన జరిగిన సత్కారసభలో కార్మిక సంఘాల నాయకులు కొమ్ము ప్రసాదరావు, ఎ.శివరామకృష్ణ, పివిబివి గోపాలరాజు, టివికె రాజు, కెవి రత్నం , రమణాజీరావు, టివి రామచంద్రరాజు, సిహెచ్. అప్పలనాయుడు,(తినాథస్వామి పాల్గొన్నారు. ప్రసంగించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ పతిష్టాత్మకమైన జెండర్ డైవర్సిటీ అవార్డు అందుకున్న డిజిఎం రాధికను అభినందించారు. ఉక్కు ఉద్యోగుల సంక్షేమానికి ఆమె చేసిన సేవలను కొనియాడారు.

రేపటి నుంచి ఫిజీషియన్ల వార్షిక సదస్సు

వివరాలు వెల్లడిస్తున్న విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాంబాబు

ప్రజాశక్తి - ఆరిలోవ : సౌత్ జోనల్, సౌత్ మిడ్ జోనల్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియా వార్షిక సదస్సు ఈ నెల 20న విశాఖపట్నంలో ప్రారంభమౌతుందని ఆంధ్రప్రదేశ్ ఫిజీషియన్ల సంఘం అధ్యక్షులు, కాన్ఫరెన్స్ చైర్మన్ డాక్టర్ కె.రాంబాబు తెలిపారు. బుధవారం విమ్స్ సమావేశ మందిరంలో విలేకర్లతో మాట్లాడుతూ, ఈ నెల 20 నుంచి 22 వరకు మూడు రోజుల పాటు నగరంలోని వియంఆర్‌డిఎ చిల్డ్రన్ ఎరినాలో సదస్సు జరుగుతుందన్నారు. సౌత్ జోన్ ఫిజీషియన్ల సదస్సు విశాఖలో జరగడం ఇదే మొదటిసారన్నారు. ఈ సదస్సులో దేశవ్యాప్తంగా 60 మందికి పైగా ప్రముఖ వైద్యనిపుణులు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కేరళ, కర్నాటక రాష్ట్రాలతో పాటు లక్షద్వీపులు, పాండిచ్చేరి నుంచి సుమారు 1200 మంది వైద్యులు పాల్గొంటారని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. సదస్సులో వైద్యులకు, వైద్య విద్యార్థులకు వైద్యవిధానంలో వచ్చిన మార్పులు, నూతన పద్ధతులు తదితర అంశాలను వివరిస్తారన్నారు. ఈ సదస్సులో పోస్టుగ్రాడ్యుయేషన్ విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, అవార్డులు ప్రదానం చేయనున్నామన్నారు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ఈ సదస్సులో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయన్నారు. కార్యక్రమానికి సౌత్ జోన్ నుంచి ఎఐజి చైర్మన్ డాక్టర్ నాగేశ్వరరెడ్డి, ప్రముఖ కేన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ సెంథిల్ రాజప్ప, బెంగుళూరుకి చెందిన ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ సతీష్‌చంద్రతోపాటు నిపుణులైన వైద్యులు హాజరుకానున్నట్లు తెలిపారు.

2లోగా సంపద కేంద్రాలను వినియోగంలోకి తేవాలి

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని ఆనందపురం, గొట్టిపల్లి, కుసులవాడ, ముకుందపురం, పందలపాక, చందక, పంచాయతీ పరిధిలో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను బుధవారం జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరావు పరిశీలించారు. వచ్చేనెల 2న గాంధీజయంతి నాటికి వీటన్నిటినీ పూర్తిస్థాయిలో వినియోగంలోకి తేవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ అడపా లవరాజు, ఇఒపిఆర్‌డి కెల్ల రామారావు, కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కైలాసగిరిపై విత్తన బంతులు

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : వియంఆర్‌డిఎ ఆధ్వర్యాన కైలాసగిరిపై విత్తనబంతులను జారవిడిచే కార్యక్రమాన్ని వియంఆర్‌డిఎ కమిషనర్ కెఎస్.విశ్వనాథన్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాతావరణ కాలుష్యంతో పర్యావరణంలో పెను మార్పులు సంభవిస్తున్నాయని, తద్వారా భూతాపం విపరీతంగా పెరిగి ప్రకృతి వైపరీత్యాలు తరచు సంభవిస్తున్నాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు తక్షణం చర్యలు తీసుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మద్ది, రావి, జువ్వి, చింత, ఏనుగు గురువింద, దిరిసిన, పొగడ, నిద్ర గన్నేరు, గంగ రావి, బాదం, అడవి బాదం, ఫాల్స్ అశోక, అడవి చింత, వేప, కర్కాయ, ఇండుగ, రేల, తురాయి, రామాఫలం, సీతాఫలం, వేప వంటి దాదాపు 35 రకాలైన వృక్షజాతులకు చెందిన విత్తనాలను మట్టితో చేసిన సుమారు 3000 బంతులను గ్రీన్ క్లైమేట్ పర్యవేక్షణలో కైలాసగిరి కొండపై వెదజల్లినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డాట్ల కీర్తి, డిఎఫ్ఒ శాంతి స్వరూప్, గ్రీన్ క్లైమేట్ వ్యవస్థాపకులు రత్నం, రేంజ్ ఆఫీసర్లు శ్యామల, శివానీ, తదితరులు పాల్గొన్నారు.

పిల్లల భవిష్యత్తు కోసం ఎన్‌పిఎస్ వాత్సల్య

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ఎన్‌పిఎస్ వాత్సల్య యోజన పథకం ఎంతగానో దోహదపడుతుందని ఎస్‌బిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ పంకజ్ కుమార్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఎన్‌పిఎస్ వాత్సల్య యోజన పథకాన్ని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ న్యూఢిల్లీ బుధవారం సాయంత్రం ప్రారంభించారు. సిరిపురం వద్ద నున్న స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా పరిపాలన విభాగంలో పంకజ్ కుమార్, నాబార్డ్ డిడిఎం సామంత్ కుమార్, ఎల్‌డిఎం ఎం.శ్రీనివాస్, బ్యాంకు అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యారు. కార్యక్రమం అనంతరం డిజిఎం మాట్లాడుతూ ఎన్‌పిఎస్ వాత్సల్య యోజన కింద తల్లిదండ్రులు పింఛను ఖాతాలో పెట్టుబడి పెట్టడం ద్వారా పిల్లల భవిష్యత్తు కోసం పొదుపు చేయవచ్చని అన్నారు. ఈ పథకం దీర్ఘకాలంలో సంపదను సృష్టించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల పేరుతో ఏడాదికి కనీసం రూ. 1,000తో పెట్టుబడితో ప్రారంభించవచ్చని వివరించారు. పిల్లలకు 18 ఏళ్ళ నిండిన తర్వాత ఖాతా నుంచి నిధులను ఉపసంహరించుకోవచ్చని తెలిపారు.

లేఅవుట్లను పరిశీలించిన గృహ నిర్మాణ శాఖ ఎమ్‌డి రాజాబాబు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎమ్‌డి రాజాబాబు జిల్లాలోని ఇళ్ల స్థలాల లే-అవుట్లను పరిశీలించారు. బుధవారం జిల్లాకు విచ్చేసిన ఆయన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో చేపడుతున్న ఇళ్ల నిర్మాణాల లే-అవుట్లను సందర్శించారు. అక్కడ పరిస్థితులను గమనించారు. జిల్లా అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. తంగుడుబిల్లి, గిడిజాల, జగన్నాథపురం, ముదపాక, గొల్లలపాలెం పరిధిలోని లే-అవుట్లను తనిఖీ చేశారు. పర్యటనలో ఆయన వెంట జిల్లా గృహ నిర్మాణ శాఖ ఈఈ సత్యనారాయణ, డిఈలు,ఏఈలు ఉన్నారు.

నేరాలు ఘోరాలు

స్కూల్ బస్సు ఢీకొని విద్యార్థి దుర్మరణం

ప్రజాశక్తి -భీమునిపట్నం : ప్రైవేట్ స్కూల్ బస్ ఢీకొన్న ప్రమాదంలో ఐదేళ్ల బాలుడు దుర్మరణం పాలైన ఘటన మండలంలోని నారాయణరాజు పేట జంక్షన్లో బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలివి. పద్మనాభం మండలం రేవిడి ఆంధ్రా స్కూల్లో భీమిలి మండలం మజ్జిపేట గ్రామానికి చెందిన ఐదేళ్ల బాందేపురపు వేణుతేజ నర్సరీ చదువుతున్నాడు. ఎప్పటి మాదిరిగానే స్కూల్ సమయం ముగిశాక బుధవారం మధ్యాహ్నం 3 .30 గంటలకు అదే స్కూల్ బస్సులో ఆ విద్యార్థి నారాయణరాజు పేట జంక్షన్లో బస్సు దిగాడు. అనంతరం డ్రైవర్ మజ్జి పైడినాయుడు బస్సును వెనుకకు మలుపు తిప్పే క్రమంలో విద్యార్థి వేణుతేజను ఢీ కొనడంతో తీవ్ర గాయాలైన విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న సిఐ బొడ్డేపల్లి సుధాకర్, ఎస్ఐ జి హరీష్, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాలుని మృతితో తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

50 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - చీడికాడ: గంజాయి నిర్మూలనకు ప్రత్యేకంగా కృషి చేస్తామని ఎస్సై సతీష్ తెలిపారు. 50 కేజీల గంజాయిని కారులో తరలిస్తుండగా తనిఖీ చేసి పట్టుకొని గంజాయితో పాటు ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కర్ణాటక రాష్ట్రం పోలార్ జిల్లా కొంబర్ పేట గ్రామానికి చెందిన చెందిన ఇద్దరు వ్యక్తులు గంజాయిని అక్రమంగా తరలిస్తున్నారని అందిన సమాచారం మేరకు ఎస్సై సతీష్ తన సిబ్బందితో కలిసి చీడికాడ మండలం అప్పలరాజుపురం గ్రామం చెరకు కాటా వద్ద వాహనాలను తనిఖీ చేపట్టారు. కారులో తరలిస్తున్న గంజాయిని పట్టుకొని కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. హోండా కారు, మూడు సెల్ఫోన్ స్వాధీన పరచుకున్నట్లు ఆయన తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

యువతి అదృశ్యం

ప్రజాశక్తి -మధురవాడ: పిఎం.పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో యువతి అదృశ్యమైన కేసు నమోదైనట్లు సిఐ జి.బాలకృష్ణ తెలిపారు. వివరాలివి. జివిఎంసి ఆరవ వార్డు పరిధిలోని కె1 కాలనీకి చెందిన నీలాపు లలిత కొమ్మాది కూడలి వద్ద ఓ దుకాణంలో పనిచేస్తోంది. ఈ నెల 17న యథావిధిగా విధులకు వెళ్లేందుకు ఇంటి నుంచి వెళ్లింది. కానీ విధులకు హాజరు కాకపోవడంతో దుకాణదారులు లలిత కుటుంబీకులకు ఫోను ద్వారా ఆరా తీశారు. దీంతో అప్రమత్తమైన కుటుంబసభ్యులు చుట్టుపక్కలా, బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో వెతికినా లలిత ఆచూకీ లభించకపోవడంతో పిఎంపాలెం పోలీసులకు లలిత తల్లి సూర్య ఫిర్యాదు చేశారు. అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

హత్యాయత్నం కేసులో నిందితునికి ఏడేళ్ల జైలు

ప్రజాశక్తి-ఉక్కునగరం : హత్యాయత్నం కేసులో నిందితుడికి ఏడేళ్ల కఠిన కారాగారశిక్ష, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ 13వ విశాఖ జిల్లా అదనపు మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి జి.షన్ముఖరావు తీర్పు చెప్పారు. వివరాలివి. 2017లో దువ్వాడ పోలీసు స్టేషన్ పరిధిలో అష్టాచెమ్మా ఆట ఆడుతుండగా రేగిన వివాదంలో నిందితుడు దుక్కా వెంకటరావు, బాధితుడు వెంపాడ ఎల్లారెడ్డి అలియాస్ ఎల్లయ్యపై కత్తితో దాడి చేసి గాయపరిచాడు. దువ్వాడ పోలీసులు కేసు నమోదుచేసి, దర్యాప్తు అనంతరం సమర్పించిన అభియోగపత్రాల ఆధారంగా విచారణ జరిపిన న్యాయమూర్తి ఈ మేరకు నిందితుడికి జైలుశిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి- తగరపువలస : చిట్టివలస విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో నిర్వహణ పనుల నిమిత్తం ఈ నెల 19న ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎపిఇపిడిసిఎల్ మూడవ జోన్ ఆపరేషన్స్ ఇఇ పోలాకి శ్రీనివాసరావు బుధవారం ప్రకటనలో తెలిపారు స్థానిక మెయిన్ రోడ్డు, చిట్టివలస, కొత్తపేట, సంతపేట, కొండపేట, బంగ్లామెట్ట, ఆదర్శనగర్, జ్యూట్ మిల్లు కార్మికవాడ, సంగివలస, మండల పరిధిలో మజ్జివలస, సింగనబంద, లక్ష్మీపురం, నారాయణరాజు పేట గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు

ఇళ్ల నిర్మాణాలపై నీలినీడలు!

- ఇసుక అందుబాటులో లేక నిలిచిన పనులు
- 25లోగా పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశం

చిప్పాడలో ఇసుక కొరతతో ఆగిపోయిన ఇంటి నిర్మాణం

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండలం, పట్టణ పరిధిలో గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో గత ప్రభుత్వ హయాంలో 2020లో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలకు ఇసుక కొరత అవరోధంగా మారింది. స్లాబ్, రూఫ్ స్థాయిలో ఉన్న వాటిని ఈ నెల 25లోగా, మిగతావాటిని డిసెంబర్ నెలాఖరుకు పూర్తి చేయాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు లక్ష్యాలను పూర్తిచేయడం హౌసింగ్ అధికారులకు తలనొప్పిగా మారింది. లబ్ధిదారులను ఒప్పించి, మెప్పించి నిర్ణీత గడువులోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని ఆ శాఖ ఉన్నత స్థాయి అధికారులు కింది స్థాయి అధికారులను ఆదేశించారు. ఇసుక అందుబాటులో లేకుంటే, ఇళ్ల నిర్మాణాలు ఎలా పూర్తి చేయగలమని లబ్ధిదారులు అంటున్నారు. ఇళ్ల నిర్మాణాలకు హౌసింగ్‌శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వమే ఉచితంగా ఇసుక సరఫరా చేయాల్సి ఉంది. కొద్దినెలలుగా ఉచిత ఇసుక అందుబాటులో లేకపోవడం ప్రభుత్వ వైఫల్యమే అని పలువురు ఆరోపిస్తున్నారు. జివిఎంసి మూడో వార్డు కృష్ణా కాలనీలో ఇసుక డిపో ఇసుక నిల్వలు లేక గత నెలలో మూతపడిన విషయం విదితమే. జూలై 6న ఉచిత ఇసుక సరఫరా ప్రక్రియ ప్రారంభమైన తర్వాత ప్రతిరోజూ సగటున 150 టన్నుల మేర ఇసుక సరఫరా అయ్యేది. కూటమి ప్రభుత్వం ఏర్పడే నాటికి ఇక్కడ స్టాక్‌పాయింట్ వద్ద 94 మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వలు ఉండేవి. శ్రీకాకుళం నుంచి ఇక్కడకు ఇసుక సరఫరా అయ్యేది. టన్నుకు రూ 758 లు చెల్లించి ఇసుకను పొందేవారు. ఇటీవల కురిసిన వర్షాలు, వరదలతో ప్రస్తుతం ఇసుక నిల్వలు లేనందున అనివార్యంగా ఇసుక డిపో మూతబడింది. విషయం తెలిసినప్పటికీ, ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, గడువు నిర్దేశించి పూర్తి చేయించాలని పైస్థాయి నుంచి ఆదేశాలు రావడంతో కిందిస్థాయి హౌసింగ్ సిబ్బంది తలలు పట్టుకుంటున్నారు.

భీమిలి మండలంతోపాటు జివిఎంసి పరిధిలోని నాలుగు వార్డుల్లో గత ప్రభుత్వ హయాంలో 2085 ఇళ్లు మంజూరయ్యాయి. ఇప్పటి వరకు 917 పూర్తయ్యాయి స్లాబ్ స్థాయిలో 47, రూఫ్ స్థాయిలో 165 ఉన్నాయి. ప్రస్తుతం వీటిని పూర్తి చేయడంపైనే ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. లెంటెల్ స్థాయిలో 44, పునాదుల్లో 530, పునాదుల కంటే దిగువన ఉన్న 382 ఇళ్ల నిర్మాణాలు డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

గడువులోగా నిర్మాణాలు పూర్తి

గడువులోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తాం. ఇందుకు లబ్ధిదారులు సహకరించాలి. శ్లాబ్, రూఫ్ స్థాయిలో ఉన్నవాటిని ఈనెల 25లోగా పూరి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాం. మిగిలిన ఇళ్ల నిర్మాణాలు డిసెంబర్ నాటికి పూర్తి చేస్తాం

-ఎం హుస్సేన్, ఎఇఇ, హౌసింగ్, భీమిలి మండలం

సన్యాసిరావు ఆశయ సాధనకు కృషి

సంతాపసభలో నివాళులర్పిస్తున్న నేతలు

ప్రజాశక్తి- గాజువాక: ఇటీవల మృతి చెందిన ప్రజానాట్యమండలి కళాకారుడు సన్యాసిరావు ఆశయసాధనకు కృషి చేయాలని సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎం.రాంబాబు పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం గాజువాక సిఐటియు కార్యాలయంలో ప్రజానాట్యమండలి జోన్ కమిటీ అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు అధ్యక్షతన సన్యాసిరావు సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలతోపాటు ప్రజల్లో సామాజిక చైతన్యం తెచ్చేందుకు రెండు వేలకు పైగా పాటలు రాశారన్నారు. గంగవరం పోర్టు, స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణకు అనేక పాటలు రాసి పాడారన్నారు. సంతాప సభలో పివైవి రమణారావు, సన్యాసిరావు, కుమారుడు స్టాలిన్, జి లక్ష్మి, పాపారావు, వై అరుణ, సరోజిని పాల్గొన్నారు.

పౌష్టికాహార ప్రాధాన్యతను గుర్తించాలి

మొక్క నాటిన లీలారాణి

ప్రజాశక్తి -గాజువాక : పోషక విలువల గొప్పతనాన్ని ప్రతిఒక్కరూ గుర్తించాలని, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవచ్చని, లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ల లీలారాణి అన్నారు. బుధవారం పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా ఏపిఎస్ఇజెడ్‌లో లీఫార్మా లిమిటెడ్, లీ హెల్త్ డొమెయిన్ ఇండియా సంస్థల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఏపిఎస్ఇజెడ్ పరిపాలన కార్యాలయ సముదాయ ప్రాంగణంలో మొక్కను నాటారు. 100 మందికి పైగా మహిళలకు ఉచిత రక్త పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా లీలారాణి మాట్లాడుతూ మహిళలు నిరంతరం ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, రోగనిరోధక శక్తిని పెంచుకునే ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో లీ ఫార్మా ఉద్యోగులు, హోబుల్ బెలోస్ సంస్థ ఉద్యోగులు, ఎస్ఇజెడ్ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి లోకేష్‌తో వరప్రసాద్ భేటీ

లోకేష్‌తో సనపల వరప్రసాద్

ప్రజాశక్తి- మాధవధార : రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ అధికార ప్రతినిధి, 50వ వార్డు టిడిపి అధ్యక్షులు సనపల వరప్రసాద్ బుధవారం అమరావతిలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకెళ్లి, వినతిపత్రం అందజేశారు. 35ఏళ్లుగా పార్టీ పటిష్టతకు పాటుపడుతున్న తనకు నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యతస్థానం కల్పించాలని కోరారు. మాధవధార, మురళీనగర్ జంట గ్రామాల భూములను నిషేధిత జాబితా (22ఏ)లో చేర్చడం పట్ల 30ఏళ్లుగా ఇంటిపన్నులు కడుతూ, ఇక్కడే నివాసముంటున్న ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దీనిపై అసెంబ్లీలో లేవనెత్తి, 22ఏ నుంచి ఉపశమనం కలిగించాలని కోరారు. దీనిపై లోకేష్ స్పందిస్తూ, గడచిన ఐదేళ్లలో తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్లు జరిగినట్లు వేలసంఖ్యలో రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. ఉత్తర నియోజకవర్గంలో భూవివాదాలు, అక్రమ రిజిస్ట్రేషన్లపై ప్రభుత్వం దృష్టి పెడుతుందని, 22ఏపై చర్చిస్తామన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జిని త్వరలో ప్రకటిస్తామని చెప్పారని వరప్రసాద్ తెలిపారు.

'ఉక్కు' ప్రైవేటీకరణపై కేంద్రం మొండివైఖరి వీడాలి

దీక్షాశిబిరంలో మాట్లాడుతున్న రామారావు

ప్రజాశక్తి-ఉక్కునగరం : స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణలో కేంద్ర ప్రభుత్వ వైఖరిలో ఏమాత్రం మార్పులేదని, ఇపపటికైనా మొండివైఖరి వీడాలని ఎన్.రామారావు డిమాండ్ చేశారు. బుధవారం విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ఆర్చి వద్ద నిర్వహిస్తున్న 1315వ రోజు రిలే నిరాహార దీక్ష శిబిరంలో స్టీల్ సిఐటియు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ, ప్లాంట్‌లోని మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లలో రెండింటిని మూసేసి ఒకదానిని నడపడం, 100 మంది అధికారులను నగర్‌నార్ స్టీల్ ప్లాంట్‌కు వెళ్లాలని విశాఖ స్టీల్ యాజమాన్యం సర్క్యులర్ విడుదల చేయడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. పూర్తిస్థాయిలో ఉత్పత్తికి అవసరమైన ముడి సరుకు సమకూర్చడంలో యాజమాన్యం పూర్తిగా వైఫల్యం చెందిందని, దీనికి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే కారణమని విమర్శించారు. మూడు రోజులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు చేస్తున్న వ్యాఖ్యలు కార్మికులను గందరగోళపరిచేలా ఉన్నాయని, దీనిపై కేంద్ర ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన, దానికి అనుగుణంగా స్టీల్ యాజమాన్యానికిఆదేశాలు వచ్చేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. దీక్షాశిబిరంలో స్టీల్ సిఐటియు నాయకులు డిసిహెచ్ వెంకటేశ్వరరావు, యు.వెంకటేశ్వర్లు, నీలకంఠం, వి ప్రసాద్, రమణమూర్తి, కె సత్యనారాయణ, మధు, పట్టా రమేష్, సంజీవరావు, పిజెకె.రాజు, పోరాట కమిటీ నాయకులు వరసాల శ్రీనివాస్, విళ్ల రామ్మోహన్ కుమార్, శ్రీనివాస్ వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు, కార్మికులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధికి గీతం రూ.కోటి విరాళం



సిఎం చంద్రబాబుకు చెక్‌ను అందజేస్తున్న శ్రీభరత్

ప్రజాశక్తి -మధురవాడ : రాష్ట్రంలో వరదలతో సర్వం కోల్పోయిన ప్రజలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధికి గీతం విద్యాసంస్థల తరపున రూ.కోటి విరాళాన్ని గీతం అధ్యక్షుడు, విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ అందజేశారు. బుధవారం విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన ఎం.శ్రీభరత్ గీతం ఉద్యోగుల ఒకరోజు వేతనాన్ని విరాళంగా అందించారు. విజయవాడ వరద బాధితులకు 50 వేల ఆహార ప్యాకెట్లను గత నెలలో గీతం ద్వారా అందజేశారు. కాగా గీతం విద్యా సంస్థల ఉద్యోగస్తుల దాతృత్వాన్ని ముఖ్యమంత్రి కొనియాడారు. కాగా మరో రూ.కోటి వితరణను తెలంగాణా ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించనున్నట్లు ఎం.శ్రీభరత్ వెల్లడించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఐఎఎస్ అధికారి, గీతం చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బిఆర్. మీనా పాల్గొన్నారు.

హెచ్‌బి కాలనీకి సిటీ బస్సులను పెంచాలి

గాజువాక ఆర్‌టిసి డిఎంకు వినతిపత్రం ఇస్తున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి- గాజువాక : పెద గంట్యాడ మీదుగా హెచ్‌బి కాలనీ, పెద నడుపూరు వరకు ఆర్‌టిసి నడుపుతున్న 38హెచ్/డి,38 డి/హెచ్ సిటీబస్ సర్వీసుల వేళలను క్రమబద్ధీకరించి, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజల అవసరాలకు అనుగుణంగా సరైన వేళల్లో నడపాలని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు పులి రమణారెడ్డి కోరారు. బుధవారం గాజువాక ఆర్‌టిసి డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఒకే సమయానికి అన్ని బస్సులు రావడం వల్ల విద్యార్థులు, ఉద్యోగులు ఎక్కువగా ప్రయాణించే సమయమైన ఉదయం 7గంటల నుంచి 9గంటల మధ్య సమయంలో సరిపడా బస్సులు లేక ఇబ్బందులు పడే పరిస్థితి ఉందని వివరించారు. ప్రజల అవసరానికి తగ్గట్టుగా, అనువైన వేళల్లో సరిపడా సిటీ బస్‌సర్వీసులు పెంచి, నడపాలని కోరారు అలాగే ప్రతి బస్‌స్టాప్‌లోనూ బస్సుల వేళలు తెలిసేలా బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. ఆర్‌టిసి డిఎంను కలిసిన వారిలో తెలుగుదేశం నేతలు ములకలపల్లి పెంటారావు, మొల్లి అప్పారావు, కాకినాడ అప్పలరాజు ఉన్నారు.

చౌక్‌బాల్ పోటీల్లో అసెంట్ విద్యార్థుల సత్తా

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల చైర్మన్, డైరెక్టర్

ప్రజాశక్తి-ఆనందపురం : జాతీయస్థాయి చౌక్‌బాల్ పోటీలకు మండలంలోని పాలవలసలోని అసెంట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని విశాఖ జిల్లా చౌక్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ, పాఠశాల పిఇటి గాదిపల్లి సురేష్ తెలిపారు. అసెంట్ స్కూల్ తొమ్మిదో తరగతి విద్యార్థి చుక్కా పార్థు, ఎనిమిదో తరగతి విద్యార్థి తిమనాని జగన్ ఎంపికయ్యారన్నారు. వీరు ఈనెల 22న రాజస్థాన్‌లో జరగబోయే జాతీయ స్థాయి పోటీల్లో ఆంధ్ర టీం తరపున పాల్గొంటారని తెలిపారు. జాతీయ చౌక్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ శంకరరావు, డైరెక్టర్ బంగారు నాయుడు అభినందించారు. విద్యార్థులందరూ వీరిని ఆదర్శంగా తీసుకొని ఇదే క్రీడా స్ఫూర్తితో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

పద్మశాలి సంఘం రాష్ట్ర కో-కన్వీనర్‌గా రమేష్

రమేష్‌ను అభినందిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి- తగరపువలస : ఎపి పద్మశాలి సంఘం రాష్ట్ర కోకన్వీనర్‌గా జివిఎంసి ఒకటో జోన్ తగరపువలసకు చెందిన మాజీ కౌన్సిలర్ కొప్పల రమేష్ నియమితులయ్యారు.సంఘ పరంగానూ, టిడిపిలోనూ గతంలో అనేక పదవులు నిర్వహించి, వన్నె తెచ్చారు. సౌమ్యునిగా మంచి గుర్తింపుంది. అఖిల భారత పద్మశాలి సంఘానికి అనుబంధంగా ఉన్న ఎపి సంఘంలో కోకన్వీనర్‌గా కీలక బాధ్యతలు అప్పగించారు. తనను ఈ పదవిలో నియమించిన సంఘం అఖిల భారత అధ్యక్షులు కె స్వామి, ప్రధాన కార్యదర్శి జగన్నాథం, కార్యదర్శి వి నరసింహులు, రాష్ట్ర కన్వీనర్ జివి నాగేశ్వరరావు, యూత్ అధ్యక్షులు బి.పరమేష్‌లకు రమేష్ ధన్యవాదాలు తెలిపారు.

రమేష్ కు పలువురి అభినందన

పద్మశాలి సంఘం రాష్ట్ర కోకన్వీనర్‌గా నియమితులైన రమేష్‌ను ఆయన నివాసానికి వచ్చిన టిడిపి వార్డు అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, మాజీ కౌన్సిలర్ చిలకా నరసింగరావు, పార్టీ నాయకులు గిడుతూరి శ్రీనివాసరావు, డి వెంకటేష్ పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు.

ఎసిబికి చిక్కిన ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్

రూ.30వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన కుమార్

ప్రజాశక్తి -అనకాపల్లి

ఓపెన్ స్కూల్‌కు దరఖాస్తు చేసుకునేందుకు ఒక కళాశాల నుంచి ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ ఒ.కుమార్ 30 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఎసిబి అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం... ఎలమంచిలి పట్టణం గీతాంజలి జూనియర్ కళాశాలలో ఓపెన్ స్కూల్ ప్రారంభించేందుకు యాజమాన్యం జిల్లా విద్యాశాఖ ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్‌కు దరఖాస్తు చేసింది. గుంటూరు హెడ్ ఆఫీస్‌కు ప్రొసెస్ చేసేందుకు కోఆర్డినేటర్ ఒ.కుమార్ 30 వేల రూపాయలు డిమాండ్ చేశారు. ఆ మొత్తాన్ని ఇవ్వడం ఇష్టం లేని కళాశాల యాజమాన్యం ఏసీబీ అధికారులను ఆశ్రయించింది. దీంతో ఎసిబి అధికారుల ప్లాన్ ప్రకారం బుధవారం కార్యాలయంలో డబ్బులు అందజేస్తుండగా ముందస్తు సమాచారంతో ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని సంబంధిత డాక్యుమెంట్లు, 30 వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. కుమార్ అరెస్టు చేసి ఎసిబి కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు.

ఎసిబికి పట్టుబడ్డ ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ కుమార్, నగదు

చెకుముకి సంబరాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఇఒ, జెవివి నేతలు

జెవివి చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -అచ్యుతాపురం : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సెప్టెంబర్ 25 నుంచి నవంబర్ 10 వరకు గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు నిర్వహించే చెక్కుముకి సైన్స్ సంబరాల ప్రతిభ పరీక్ష పోస్టర్‌ను బుధవారం మండలంలోని హరిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంఇఒ సిఆర్‌కే దేవరాయలు, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి మారిశెట్టి వెంకట అప్పారావు, యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు మద్దెల నానాజీ చేతుల మీదుగా విడుదల చేశారు. సెప్టెంబర్ 25న పాఠశాల స్థాయిలో, అక్టోబర్ 1న మండల స్థాయిలో, అక్టోబర్ 27న జిల్లాస్థాయిలో, నవంబరు 9, 10 తేదీల్లో రాష్ట్ర స్థాయిలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జెవివి నాయకులు తెలిపారు. ఈ పోటీలకు 8, 9, 10 తరగతులు చదివే విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ చైర్‌పర్సన్ శ్రీపాద రవి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జివిస్ ప్రకాష్, రవికుమార్, సలీం, డిఆర్‌పిలు గుప్తా, నక్క అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అరసం నేత పడాల వీరభద్రరావు మృతి

ప్రజాశక్తి- అనకాపల్లి

ప్రముఖ రచయిత, అల్లూరి సీతారామరాజు జాతీయ యువజన సంఘ వ్యవస్థాపకులు, అరసం నాయకులు పడాల వీరభద్రరావు బుధవారం ఆకస్మికంగా మృతి చెందారు. పడాల వీరభద్రరావు కోస్తా సమయం దినపత్రిక సంపాదకులుగా అనకాపల్లిలో అరసం ఏర్పాటుకు కృషి చేశారు. అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పాటుపడ్డారు. ఆయన మృతి పట్ల అనకాపల్లి జిల్లా అభ్యుదయ రచయితల సంఘం (అరసం) జిల్లా ప్రోగ్రాం చైర్మన్ బల్ల నాగభూషణం, అధ్యక్షులు జివిఎన్ శాస్త్రి, గౌరవ అధ్యక్షులు డాక్టర్ జయబాబు సంతాపం వ్యక్తం చేశారు.

పడాల వీరభద్రరావు (ఫైల్‌ఫోటో)

ఉత్తమ ఫలితాలకు కష్టపడి చదవాలి

ప్రజాశక్తి-అచ్యుతాపురం

10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి కష్టపడి చదవాలని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ అన్నారు. మండలంలోని పూడిమడక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ కార్యక్రమానికి బుధవారం ఆమె విచ్చేశారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థులతో ఆమె మాట్లాడారు. నోట్స్ పరిశీలించారు. ప్రతి ఒక్కరూ విధిగా స్కూల్లో ఉపాధ్యాయులు చెప్పినట్లుగా చదవాలని, ఇంటికి వెళ్లిన అనంతరం చదువుపైనే దృష్టి సాధించాలని కోరారు. స్కూల్ కాంప్లెక్స్‌లో ఉపాధ్యాయులు ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో పూడిమడక జెడ్‌పి హైస్కూల్ హెచ్‌ఎం పివి రామశేషు, సత్యనారాయణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

శిథిల రోడ్లు పునర్నిర్మాణం చేయాలని నిరసన

ప్రజాశక్తి-పరవాడ : మండలంలో శిథిలమైన రోడ్లను పునర్నిర్మాణం చేయాలని కోరుతూ పరవాడ-ఎలమంచిలి మెయిన్ రోడ్‌పై బుధవారం సిఐటియు, పరవాడ వర్తక సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఎలమంచిలి - పరవాడ రోడ్డు శిథిలం కావడంతో అనేక ప్రమాదాలు జరిగి పలువురు మరణిస్తున్నారని, అనేక మందికి తీవ్ర గాయాలవుతున్నాయని తెలిపారు. వాహనాలు రాకపోకల సమయంలో భారీ ఎత్తున దూళి ఎగిసిపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్టిపిసి, ఫార్మాసిటీ, అచ్యుతాపురం ఎస్ఇజెడ్‌కు భారీ సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని, ఇలాంటి ముఖ్యమైన రోడ్డు నిర్మాణ పనులు అధికారులు నిర్లక్ష్యం చేయడం దారుణమన్నారు. ఆర్ అండ్ బి అధికారులు వెంటనే ఈ రోడ్డు నిర్మాణ పనులు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే భారీ ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గండి శ్రీనివాసరావు, బి గోపి, బండారు అప్పారావు, సిహెచ్ సన్యాసిరావు, శ్రీను, జగన్, కార్మికులు పాల్గొన్నారు.

గీత కార్మికుల ఉపాధికి నూతన ఎక్సైజ్ పాలసీ రూపొందించాలి

ప్రజాశక్తి- కె.కోటపాడు : ఎపిలో కల్లుగీత కార్మికులకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు నూతన ఎక్సైజ్ పాలసీ రూపొందించాలని ఎపి కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర దేవుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యాన బుధవారం స్థానిక ఎక్సైజ్ శాఖ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా దేవుడు మాట్లాడుతూ టిడిపి కూటమి ఎన్నికల ప్రచారంలో గీత కార్మికులకు 20శాతం బ్రాందీ షాపులు ఇస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడు 10 శాతం మాత్రమే కేటాయిస్తామని చెప్పడం అన్యాయమని పేర్కొన్నారు. గీత కార్పొరేషన్ ద్వారా కార్మికులు షేర్ ధనం కట్టి ఉన్నారని మండలాల్లో బ్రాందీ షాపులు ఏర్పాటుకు 50శాతం రాయితీ కల్పించి టెండర్ వేసే విధంగా పాలసీ రూపొందించాలని కోరారు. కూటమి ప్రభుత్వ గతంలో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

పాల సేకరణ కార్యదర్శులు, సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : విశాఖ డెయిరీ పాల సేకరణ కార్యదర్శులు, సిబ్బంది సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విజయ విశాఖ డెయిరీ సహకార సంఘాల ఉత్పత్తిదారులు కార్యదర్శులు వర్కర్ల యూనియన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక కొడుగంటి గోవిందరావు భవన్లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆ సంఘం అధ్యక్షులు పెంటకోట సత్యనారాయణ మాట్లాడుతూ డెయిరీ లాభాల్లో నడవడానికి కారకులైన కార్యదర్శులు, సిబ్బందికి ఐదు సంవత్సరాలుగా వేతనాలు పెంచకపోవడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా డెయిరీ యాజమాన్యం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో జి కనకరావు, కరక సోమినాయుడు, దొడ్డి సూర్యారావు, కరెడ్ల దేవుడు, గల్లా ఎరుకునాయుడు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

ప్రజాశక్తి- సబ్బవరం : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని వైస్ ఎంపిపి గూనిల్లక్ష్మిరాణి, రాము అన్నారు. మండలంలోని ఆరిపాక పంచాయతీ శివారు అగిశెట్టిపాలెం గ్రామంలో బుధవారం విజయరామ సాగరం చెరువు గట్టు చుట్టూ సుమారు వంద కొబ్బరి మొక్కలు వైస్ ఎంపిపి ఆధ్వర్యాన నాటారు. కార్యక్రమంలో వి.రమేష్ రాజు, బొడ్డేటి మహలక్ష్మి నాయుడు, ఎ.బంగారయ్య, ఎ.పైడం నాయుడు, ఎ.నాగరాజు, జి రాజేష్, ఎం వెంకటరమణ, సెక్రటరీ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

జంగిల్ క్లియరెన్స్

ప్రజాశక్తి-పరవాడ : మండలంలోని లంకెలపాలెం ఏలేరు కెనాల్ పక్కనగల శ్మశాన వాటికలో జివిఎంసి 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ ఆధ్వర్యాన బుధవారం జంగిల్ అంతా క్లియరెన్స్ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గురువారం ఉదయం 7 గంటలకు లంకల పాలెం రెండవ స్మశాన వాటికలో మొక్కలు నాటే కార్యక్రమం జరుగుతుందని, ఇందులో యువకులు, నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

గ్రామాల్లో పోషకాహార మాసోత్సవాలు

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని తాళ్ళపాలెం, రామన్నపాలెం గ్రామాల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బుధవారం పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. తాళ్ళ పాలెం అంగన్వాడీ కేంద్రం-2లో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఐసిడిఎస్ సూపర్ వైజర్లు పి.సుచరిత, సిహెచ్.వంశీప్రియ, అంగన్వాడీ కార్యకర్తలు ముత్తా అమ్మాజీ, రజని, గ్రామ కార్యదర్శి అనురాధ, సచివాలయం పోలీస్ సంతోష్, ఆశా రామలక్ష్మి పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో వినాయక పూజలు

ప్రజాశక్తి -అనకాపల్లి : జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం వినాయకునికి ఎస్పీ ఎం దీపిక ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన ప్రారంభించారు. కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి బి.శారద, అదనపు ఎస్పీలు ఎం.దేవప్రసాద్, ఎల్.మోహన్ రావు, కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ వెంకట చిట్టి, ఎస్‌బి, డీసీఆర్‌బీ, పోలీస్ కంట్రోల్ రూం, ఐటీ కోర్ టీం, సూపరింటెండెంట్ కెవిఎల్ఎన్ఎస్ విజయ్ కుమార్, నిర్మల, వరలక్ష్మి, ప్రెసిడెంట్ అప్పలరాజు సిబ్బంది పాల్గొన్నారు.

ఎపియుడబ్ల్యుజె నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-కశింకోట : కశింకోటలో బుధవారం జరిగిన ఏపీయుడబ్ల్యుజే సర్వసభ్య సమావేశంలో ఆ సంఘం అనకాపల్లి ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. అధ్యక్షునిగా మళ్ల భాస్కరరావు, ప్రధాన కార్యదర్శిగా భీమరశెట్టి గణేష్, కోశాధికారిగా సంబారు సత్యారావు, ఉపాధ్యక్షునిగా వెలగా జగదీష్, సహాయ కార్యదర్శిగా పావాడ సన్యాసిరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వేగి రామచంద్రరావు, కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షునిగా సిహెచ్ సర్వారావు, ప్రధాన కార్యదర్శిగా భీమరశెట్టి నూకేష్, ఉపాధ్యక్షునిగా ఎన్.మున్నా, సహాయ కార్యదర్శిగా ఎం.శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నాయకులు పెంటకోట జోగినాయుడు, కోరాడ చంద్రరావు, మద్దాల రాంబాబు, ఆళ్ల వెంకట అప్పారావు, అనకాపల్లి, మునగపాక, కశింకోట విలేకరులు పాల్గొన్నారు.

నెరవేరిన మల్లంపాలెం గ్రామస్తుల కల

- చిట్టగెడ్డపై వంతెన నిర్మాణం పూర్తి
- తక్కువ సమయంలోనే పూర్తి చేసిన కాంట్రాక్టరు

ప్రజాశక్తి- కె.కోటపాడు

మండలంలోని చౌడువాడ -మల్లంపాలెం గ్రామాల మధ్య ఉన్న చిట్టగెడ్డపై నూతనంగా చేపట్టిన బ్రిడ్జి నిర్మాణం పూర్తయింది. దీంతో మల్లంపాలెం గ్రామస్తుల కల నెరవేరింది. ఈ ఏడాది జనవరి నెలలో పనులు ప్రారంభించి తక్కువ సమయంలోనే బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయడం పట్ల ఆ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చౌడువాడ పంచాయతీ శివారు గ్రామమైన మల్లంపాలెం ప్రజలు నిత్యం ప్రతి పనికీ చౌడువాడ రావలసి ఉంటుంది. ఆ గ్రామం నుంచి ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం విశాఖ డెయిరీకి పాలు తీసుకొస్తారు. గతంలో ఈ గెడ్డపై చిన్నపాటి బ్రిడ్జి ఉండేది. దానిపైనే మల్లంపాలెం గ్రామస్తులు ప్రతినిత్యం రాకపోకలు సాగించేవారు. అలాగే చౌడువాడకు చెందిన కొంతమంది రైతులకు చెందిన వ్యవసాయ భూములు, పశువుల కల్లాలు ఈ గెడ్డ అవతల వైపు ఉన్నాయి. ఈ రైతులు తమ పశువుల కల్లాలకు, పొలాలకు ఈ బ్రిడ్జి పైనుండే రాకపోకలు సాగించేవారు.

నీలం తుఫానుకు ఈ బ్రిడ్జి కొంతవరకు భూమిలోకి కృంగిపోయింది. దీంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఈ మార్గంలో లారీలు, ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లు వెళ్లేటప్పుడు భయభ్రాంతులకు గురయ్యేవారు. ఈ బ్రిడ్జి ఇలా ఉండగానే సిమెంట్ పైపులు వేసి వాటిపైన రాకపోకలు సాగే విధంగా ప్రభుత్వ అధికారులు కాంట్రాక్టు ద్వారా మార్గాన్ని ఏర్పాటు చేశారు. ఆ మార్గం వేస్తుండగానే వర్షాలకు చిట్టగెడ్డ ఉధృతంగా ప్రవహించి ఆ మార్గం పూర్తిగా కొట్టుకుపోయింది. మరల కృంగిన బ్రిడ్జి మీదగానే రాకపోకలు సాగించేవారు.

గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు మల్లంపాలెం గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసినప్పటికీ పనులు ప్రారంభించకపోవడంతో ఆ నిధులు వెనక్కి వెళ్లిపోయాయి. తర్వాత వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నాటి ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు కృషితో నూతన బ్రిడ్జి నిర్మాణానికి రూ.2.40 కోట్లు నిధులు మంజూరు కాగా, సీనియర్ కాంట్రాక్టర్ అయిన జికె.అర్జున్ ఈ పనులు చేపట్టారు. బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టి తక్కువ కాలంలోనే పనులు పూర్తి చేయడంతో చౌడువాడ మల్లంపాలెం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అర్జున్ ఇటువంటి బ్రిడ్జిలు నిర్మాణంలో దిట్ట అయినందున తక్కువ కాలంలో అందరూ మెచ్చే విధంగా బ్రిడ్జి పనులు చేపట్టారని రెండు గ్రామాల ప్రజలు చెబుతున్నారు.

బ్రిడ్జి పనులు మొదలుపెట్టిన తర్వాత అడపాదడపా పడిన వర్షాలకు తాత్కాలికంగా వేసిన రోడ్డు కొట్టుకుపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగేది. రెండు పర్యాయాలు వర్షాల వలన రోడ్డు కొట్టుకుపోవడంతో కాంట్రాక్టరు చొరవ చూపించి మళ్లీ మళ్లీ తాత్కాలిక రోడ్డు వేయించేవారు. ఇప్పుడు నూతన బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావడంతో మల్లంపాలెం, చౌడువాడ గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మల్లంపాలెం వెళ్లే మార్గంలో చిట్టగెడ్డపై నిర్మాణం పూర్తయిన బ్రిడ్జి

బ్రాండిక్స్ కార్మికులకు తప్పిన పెను ప్రమాదం

- స్టీరింగ్ విరిగి అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లిన కంపెనీ బస్సు
- ముగ్గురికి గాయాలు
- ఊపిరి పీల్చుకున్న కార్మికులు

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి జిల్లా చీడికాడ నుంచి అచ్యుతాపురం బ్రాండిక్స్ కంపెనీకి మధ్యాహ్నం విధులకు హాజరయ్యే ఉద్యోగులను తీసుకెళ్తున్న బస్సుకు ప్రమాదం తప్పింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... అచ్యుతాపురం బ్రాండిక్స్ కంపెనీకి బుధవారం మధ్యాహ్నం విధులకు హాజరయ్యేందుకు చీడికాడ వైపు నుండి 50 మంది ఉద్యోగులను తీసుకొస్తున్న కంపెనీ బస్సు అనకాపల్లి మండలం బవులవాడ సమీపంలోకి వచ్చేసరికి బస్సు స్టీరింగు విరిగిపోయింది. దీంతో బస్సు అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ముగ్గురు కార్మికులకు గాయాలయ్యాయి. బస్సు బోల్తా పడి ఉంటే పెను ప్రమాదమే జరిగి ఉండేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదం తప్పడంతో బస్సులో ఉన్న కార్మికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

ఫిట్‌నెస్ లేకపోవడమే కారణం

బ్రాండిక్స్ ఉద్యోగులను తరలించడానికి వివిధ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను వినియోగిస్తున్న కంపెనీ ఆ బస్సులు ఫిట్నెస్ ఏ విధంగా ఉందనేది, రెగ్యులర్ చెకప్ చేయకపోవటమే బుధవారం బవులవాడ వద్ద జరిగిన ప్రమాదానికి కారణంగా కనిపిస్తోంది. స్టీరింగ్ పట్టి వేయటం, స్టీరింగ్ బేరింగులు పోయిన నేపథ్యంలో డ్రైవర్ చాకచక్యంతో వ్యవహరించడంతో భారీ ప్రమాదం తప్పిందని కార్మికులు చెబుతున్నారు.

బాధితులకు సిఐటియు నేతల పరామర్శ

బ్రాండిక్స్ బస్సు ప్రమాదంలో గాయపడి అనకాపల్లి ఉషా ప్రైమ్, సత్యదేవ్, శ్రీరామ, శ్రీరామమూర్తి హాస్పిటల్లో చికిత్స పొందుతున్న కార్మికులను సిఐటియు నాయకులు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ప్రమాదంలో కె. చిన్నారి, డి రాములకు చేతులు, మరో కార్మికుడికి చేతి వేళ్ళు విరిగాయని, మిగిలిన వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారని తెలిపారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

అచ్యుతాపురం : బ్రాండిక్స్ బస్సు ప్రమాదంలో గాయాలైన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ రాము బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కార్మికులకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని, బస్సు ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

బ్రాండిక్స్ బస్సు ప్రమాదంపై విచారణ చేయాలి : సిపిఎం

అనకాపల్లి : బ్రాండిక్స్ సీడ్స్ పరిశ్రమ బస్సు ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని, ఉద్యోగులు కోలుకొనే వరకు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బ్రాండిక్స్ యాజమాన్యం నిర్లక్ష్యంగా మహిళా కార్మికులు ప్రయాణిస్తున్న బస్సులకు ఫిట్నెస్‌లు ఏ విధంగా వున్నాయో రెగ్యులర్‌గా చెకప్ చేయకపోవడం వల్లే ఈ ప్రమాదం సంభవించిందని పేర్కొన్నారు. తమ లాభాలే పరమావధిగా కంపెనీ యాజమాన్యాలు చూస్తున్నాయి తప్ప కార్మికుల భద్రతను పట్టించుకోవడం లేదని విమర్శించారు. కార్మికులను తరలిస్తున్న బస్సులకు ఫిట్నెస్ పరీక్షలు నిర్వహించి, కండిషన్‌లో ఉన్న బస్సులనే నడిపే విధంగా జిల్లా రవాణా శాఖ అధికారులు, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లోకనాథం డిమాండ్ చేశారు.

పొలంలోకి దూసుకెళ్లిన బ్రాండిక్స్ బస్సును పరిశీలిస్తున్న పోలీసులు

నేటి కార్మిక రక్షణ బైక్ యాత్రను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-అచ్యుతాపురం : ఎస్ఈజెడ్ ఫార్మా పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికుల రక్షణకు సిపిఎం తలపెట్టిన మోటార్ బైక్ యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలంలోని హరిపాలెం గాంధీ విగ్రహం ఆవరణలో బుధవారం సిపిఎం నాయకులు గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు కె.రామ సదాశివరావు, కర్రి అప్పారావు మాట్లాడుతూ బైక్ యాత్ర 16వ తేదీన పాయకరావుపేటలో ప్రారంభమైందని గురువారం మండలంలో హరిపాలెం తిమ్మరాజుపేట, మునగపాక మండలాలలో పర్యటిస్తుందని చెప్పారు. 20వ తేదీన శుక్రవారం సాయంత్రం అచ్యుతాపురం మండల కేంద్రంలో బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. బహిరంగ సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు హాజరవుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బుద్ధ రంగారావు, కాండ్రేగుల అనంతరావు, శరగడం సూర్యనారాయణ, మారిశెట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గానికి 2 కెజిబివిలు మంజూరు

ప్రజాశక్తి-చోడవరం : చోడవరం నియోజకవర్గానికి రెండు కెజిబివి పాఠశాలలు మంజూరైనట్లు స్థానిక ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు తెలిపారు. బుధవారం చోడవరంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రోలుగుంట మండలం జె.నాయుడుపాలెం, బుచ్చయ్యపేట మండలం వడ్డాదిలో ఈ పాఠశాలలు మంజూరయ్యాయని, 2024 -25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు వచ్చే నెల నుండి ప్రారంభించబడతాయని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదివించుకోలేని పేదలకు ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని చెప్పారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లోని మౌలిక వసతులు కల్పనకు, జాతీయ రహదారి అనుసంధానం చేయడానికి కృషి చేస్తానన్నారు. చోడవరం రైతు బజార్, తహశీల్దారు కార్యాలయం పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ సమావేశంలో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూనూరు మల్లు నాయుడు, మాజీ జెడ్పిటిసి కనిశెట్టి సన్యాసిరావు, గూనూరు జోసెఫ్, గూడూరు పెద్ద అచ్చిబాబు పాల్గొన్నారు.

హిందీ దివస్ వారోత్సవాలు

ప్రజాశక్తి-చోడవరం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ హిందీ ఆధ్వర్యంలో హిందీ దివస్ వారోత్సవాలు బుధవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.కిరణ్ కుమార్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. వాసరచనలో మొదటి బహుమతి డి నూకరాజు, పద్య పఠనంలో మొదటి బహుమతి ఎస్‌కే మదీనా, పోస్టర్ తయారీలో మొదటి బహుమతి ఎ.గాయత్రి, వక్తృత్వ పోటీల్లో కావ్య సాధించారు. ఈ కార్యక్రమంలో హిందీ హెచ్ఓడి డాక్టర్ సూర్యవతి, వైస్ ప్రిన్సిపాల్ సత్యవతి, అధ్యాపకులు జ్యోతి, డాక్టర్ ఎస్ మల్లిబాబు, హెచ్.సుధీర్, రఫీ ఉద్దీన్, వి.అప్పలనాయుడు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రత్న భారతి, బి.పిచ్చమ్మ, డి.మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

వరి విత్తనాలు ఉత్పత్తిపై శిక్షణ

ప్రజాశక్తి- కె.కోటపాడు : గ్రామీణ విత్తన ఉత్పత్తి పథకం ద్వారా రైతులు తమకు కావలసిన విత్తన రకాలను తమ గ్రామంలోనే ఉత్పత్తి చేసుకుని ఉపయోగించుకోవచ్చని జిల్లా వనరుల కేంద్రం అనకాపల్లి వ్యవసాయధికారి తులసి మణి రైతులకు సూచించారు. మండలంలోని ఆర్‌వై అగ్రహారంలో "ఆత్మ" సంస్థ సౌజన్యంతో బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎమ్‌టియు 1121 వరి రకం విత్తన ఉత్పత్తి చేసుకునే విధంగా రైతులు ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. చోడవరం అసిస్టెంట్ డైరెక్టర్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ వరి పొట్ట దశలో తప్పనిసరిగా యూరియాతో పాటు పొటాష్ 35 కేజీలు ఒక ఎకరానికి వేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్, రైతులు మండ శ్రీనివాసరావు, యడ్ల బలరాం, ఎఇఓ సాయి వాణి, విఎఎ కళ్యాణి పాల్గొన్నారు.

ఎస్‌సి వర్గీకరణపై నిరసన

ప్రజాశక్తి- కశింకోట : ఎస్‌సి వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పున: సమీక్షించాలని కోరుతూ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సమితి కశింకోట మండల అధ్యక్షుడు వంకర రాజు, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి సింహాద్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ వర్గీకరణ రాజ్యాంగబద్ధంగా జరగలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు వంకర వెంకటరావు, బోని గణేష్, దొమ్మేటి సత్యారావు, మైలపల్లి పోతురాజు, వేచలపు ప్రకాష్, బూసికోటి, కొత్తపల్లి శ్రీనివాసరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

ప్రజాశక్తి-పరవాడ

మండలంలోని ముత్యాలమ్మపాలెం పంచాయతీలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ముత్యాలమ్మపాలెం జెడ్పిహెచ్ స్కూల్ ఆవరణలో నిర్వహించిన మానవహారంలో సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు పాల్గొని మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రత బాధ్యత అందరిపైనా ఉందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపిటిసి అర్జిలి రవిదేవి, మండల కోఆప్షన్ సభ్యులు మైలపల్ల అప్పన్న, మాజీ ఎంపిటిసి చింతకాయల అమ్మోరు, సూరాడ ముత్యాలరావు, వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కనక అప్పారావు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : మండలంలోని కెపి అగ్రహారం గ్రామ స్కూలు భవనంలో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు దేవర అప్పారావు, నాయకులు అడ్డూరి శ్రీను, దేవర బుల్లి నాయుడు, తూర్పుల్లి పొండి అప్పారావు ఇతర నాయకులు పాల్గొన్నారు.

మాడుగుల: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం ప్రారంభించారు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతలో యువత భాగస్వామ్యం కావాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి వి ఎస్ ఎస్ శాస్త్రి విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం రామ్ కుమార్ స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ జయలక్ష్మి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎంవిపి కాలనీ : ఆర్‌కె.బీచ్‌లో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతా హీ సేవ సెల్ఫీ బూత్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, జివిఎంసి కమీషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం పోర్ట్ అథారిటీ అధ్వర్యాన 'ఎక్ పెడ్ మా కే నామ్' పేరుతో వినూత్న కార్యక్రమాన్ని మిసెస్ ఏవీఎన్ కాలేజ్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిసెస్ ఏవీఎన్ కాలేజ్ విద్యార్థులు, సిబ్బంది పాల్గొని 800 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పోర్టు కార్యదర్శి టి. వేణుగోపాల్, సీనియర్ అధికారులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నాల్కోలో స్వచ్ఛతా హీ సేవా

విశాఖపట్నం : స్వచ్ఛతా హీ సేవా పిలుపులో భాగంగా నాల్కో పోర్ట్ ఫెసిలిటీస్ ప్లాంట్ ఆవరణలో శుభ్రతా చర్యలు చేపట్టారు. స్వచ్ఛతా ప్రతిజ్ఞబూనారు. కార్యక్రమంలో సంస్థ సిజిఎం (పిఎఫ్) ఎవి.సుబ్బారావు, ఉద్యోగులు, ఎస్.పి.ఎఫ్ సిబ్బంది, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్న నాల్కో ఉద్యోగులు

వంటనూనెలపై 25 శాతం సుంకం విధింపు సరికాదు

ప్రజాశక్తి-అనకాపల్లి : వంట నూనెల దిగుమతిపై కేంద్ర ప్రభుత్వం 25శాతం సుంకం విధించడం సరికాదని, దానిపై పునరాలోచించాలని ఉత్తరాంధ్ర చర్చ వేదిక నాయకులు బుద్ధ రాజేష్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే నిత్యావసర వస్తువులు, కాయగూరల ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో ఇది ఈ భారమవుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన వెంటనే హోల్ సేల్ వర్తకులు పెద్ద ఎత్తున నూనె డబ్బాలు కొనుగోలు చేసి 15 కేజీల డబ్బాపై 200 పెంచి అమ్మకాలు చేశారని పేర్కొన్నారు. ఈ భారం కేంద్రమే భరించాలని కోరారు. విజిలెన్స్ అధికారులు అధికంగా వస్తువులు నిల్వ చేసిన వ్యాపారులపై చర్యలు చేపట్టాలని కోరారు.

బుద్ధ రాజేష్

సరియా జలపాతానికి సందర్శకులను నిలిపివేయాలి

ప్రజాశక్తి-దేవరాపల్లి : సరియా జలపాతానికి సందర్శకులను వెంటనే నిలిపి వేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి వెంకన్న బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ జలపాతానికి కనీస సౌకర్యాలు, రోడ్డు మార్గం సంరక్షణగాని లేకపోయినా సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉందని తెలిపారు. ఇక్కడికి వచ్చిన వారు ఇప్పటికే సుమారుగా 40 మంది యువకులు ప్రమాదవశాత్తు మరణించి తల్లిదండ్రులకు గర్భశోకాన్ని మిగిల్చారని పేర్కొన్నారు. అయినా సందర్శకులు ఆగడం లేదన్నారు. జలపాతానికి ఎక్కువగా సందర్శకులు రావాడానికి గల కారణాలను సిపిఎం పరిశీలించగా ఇక్కడ ఎక్కువ శాతం మారుమూల ప్రాంతం కావడం, జనసంచారం లేక పోవడంతో అసాంఘిక కార్యక్రమాలకు అవకాశం ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. అందుకే ఇక్కడకు యువతీ యువకులు ఎక్కువగా వస్తున్నారని, దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి తగు చర్యలు తీసుకోకపోతే మరికొంతమంది ప్రాణాలు పోయే ప్రమాదముందని హెచ్చరించారు. ఒకే ప్రాంతంలో 40 మంది సందర్శకులు చనిపోవడమంటే ఇది జాతీయ విపత్తు లాంటిదని, దీనిని ప్రభుత్వం, అధికారులు సీరియస్‌గా తీసుకోవాలని వెంకన్న డిమాండ్ చేశారు.

గిరి నాగు హల్‌చల్

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని రైవాడ పంచాయతీ శివారు శంభువానిపాలెం గ్రామంలో 15 అడుగుల భారీ గిరినాగు పాము బుధవారం హల్‌చల్ చేసింది. దీంతో ఒక్కసారిగా గ్రామస్తులు భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే అటవీ శాఖకు సమాచారం ఇవ్వడంతో స్నేక్ క్యాచర్‌ను పిలిపించి పామును చాకచక్యంగా పట్టుకున్నారు. అనంతరం అడవిలో విడిచిపెట్టినట్లు శాఖ అధికారులు తెలిపారు.

చెరకు రైతులకు బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి- కె.కోటపాడు : గోవాడ సుగర్ ఫ్యాక్టరీ చెరకు రైతులకు తక్షణమే పాత బకాయిలు చెల్లించాలని ఏపీ రైతు సంఘం సుగర్ ఫ్యాక్టరీ ఏరియా కార్యదర్శి వనుము సూర్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈనెల 29న మహాజన సభ జరపడానికి ఫ్యాక్టరీ యాజమాన్యం సిద్ధపడుతుందని తెలిపారు. అయితే చెరకు సరఫరా చేసిన రైతులకు రావలసిన బకాయిలతో పాటు చనిపోయిన చెరకు రైతులు క్లైమ్‌లు 2022-23లో సుమారు 400 పైబడి, 2023-24లో 200 పైబడి క్లైమ్‌లు చేయవలసి ఉందని పేర్కొన్నారు. వీటన్నింటికీ సుమారు 7 కోట్ల రూపాయలు ఇవ్వవలసి ఉందని చెప్పారు. ప్రస్తుతం గిట్టుబాటు ధర లేక రైతులు చెరకు పండించడానికి అయిష్టతతో వెనకాడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఫ్యాక్టరీ యాజమాన్యం టన్ను చెరకుకు రూ.4000 మద్దతు ధర ప్రకటించాలని, చెరకు సరఫరా చేసిన రైతులకు వారం రోజుల్లో పేమెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ఇచ్చిన హామీ మేరకు తాండవ, ఏటికొప్పాక, తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీలను తెరిపించాలని కోరారు. పౌరసరఫరాల శాఖ ద్వారా గోవాడ సుగర్ ఫ్యాక్టరీలో ఉన్న పంచదారను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

ఎన్టిఆర్ ఆసుపత్రికి పూర్వ వైభవం తీసుకొస్తాం

-స్పీకర్ అయ్యన్నపాత్రుడు

సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ అయ్యన్న

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: నర్సీపట్నం ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రికి పూర్వ వైభవం తీసుకురావడం తన లక్ష్యమని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. కలెక్టర్ విజయ్ కృష్ణణ్ ఆధ్వర్యంలో ఏరియా ఆస్పత్రిలో బుధవారం జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఆస్పత్రిలో రోగులకు సేవ చేయడం వైద్యులకు దేవుడిచ్చిన వరమని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తన హయాంలో చేపట్టిన ప్రాజెక్టులు, లిఫ్ట్, మొబైల్ బ్లడ్ బ్యాంక్, ఆర్థోపెడిక్ ఎక్స్-రే, డయాలసిస్ యూనిట్ తదితర విషయాలపై ఆసుపత్రి సిబ్బందిని ప్రశ్నించారు. ఐదు సంవత్సరాల కాలంలో ఆస్పత్రి నుంచి 6,000 మంది గర్భిణీ మహిళలను ప్రవేట్ హాస్పిటలకు పంపారని 2018లో నెలకు 500 డెలివరీలు జరిగేవి అని ఈ ఐదు సంవత్సరాల్లో ప్రసూతి డెలివరీలు ఎందుకు తగ్గాయని ప్రశ్నించారు. పలు అంశాలు పై సూపరెంటెండెంట్ డాక్టర్ నీలవేణిని ప్రశ్నించారు. మూడు నెలలైనా కమిటీ వేయకపోవడంపై కూడా ఆరా తీశారు.ప్రైవేటు ఆస్పత్రులకు రోగులను పంపించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. మొబైల్ బ్లడ్ బ్యాంక్ ద్వారా గత ఐదు సంవత్సరాల కాలంలో ఎన్ని యూనిట్ల రక్తం సేకరించారన్నారు. ఆస్పత్రి సిబ్బంది డబ్బులు వసూలు ఆరోపణలపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ప్రైవేటు అంబులెన్స్ లకు ప్రత్యేక ధర నిర్ణయించాలని సూచించారు. ఆయుష్ హాస్పిటల్ పూర్తయి ఐదు సంవత్సరాలు అవుతున్నా నిరుపయోగంగా ఎందుకు ఉంచారన్నారు. హాస్పటల్లో శస్త్ర చికిత్స కు కావలసిన పరికరాలు, మరొక ఆర్వో వాటర్ ప్లాంట్ సమకూర్చుతానని స్పీకర్ తెలిపారు. కలెక్టర్ విజయ్ కృష్ణణ్ మాట్లాడుతూ, ఆస్పత్రికి కొత్త అంబులెన్స్ మంజూరు చేస్తామన్నారు. పాముకాటు కేసును ఎందుకు ప్రైవేటు ఆస్పత్రికి పంపారో విచారించి తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో డీసీహెచ్ ఎస్.శంకర్ ప్రసాద్, ఆర్డీవో జయరాం, జనసేన ఇన్‌చార్జీ సూర్యచంద్ర పాల్గొన్నారు.



సర్వే చేస్తున్న హౌసింగ్ ఏఇ

ఎన్టిఆర్ గృహాలపై సర్వే

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఎన్.టి.ఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా మంజూరైన లబ్ధిదారుల గృహాలను సర్వే చేస్తున్నామని హౌసింగ్ ఏఈ జగన్ తెలిపారు. మండలంలోని ఉపమాకలో బుధవారం సర్వే చేపట్టారు. పథకం ద్వారా లబ్ధిదారులు నిర్మించుకున్న ఇల్లుల ఫోటోలను తీసి ,ఆన్లైన్ లో నమోదు చేశారు.ఈ సందర్భంగా ఏఈ జగన్ మాట్లాడుతూ, 2014-19 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో మండలంలోని ఎన్.టి.ఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా 922 గృహాలు మంజూరైనట్లు తెలిపారు. వీటిలో ఉపమాకలో 97 గృహాలు నిర్మించుకున్నారన్నారు. లబ్ధిదారులకు పెండింగ్ పేమెంట్లు చెల్లించాల్సి ఉంటే ,సర్వే ద్వారా గుర్తించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొప్పిశెట్టి బుజ్జి, జగదీశ్వరరావు ,తోలేటి శ్రీనివాస్, వర్క్ ఇన్ స్పెక్టర్ నాయుడు పాల్గొన్నారు

ఆధునిక బోధనా పద్ధతులను అనుసరించాలి

- డిప్యూటీ డిఇఒ అప్పారావు-మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి -నక్కపల్లి:ఉపాధ్యాయులు ఆధునిక బోధనా పద్ధతులను అనుసరించి విద్యార్థులకు బోధన చేయాలని డిప్యూటీ డిఇఓ అప్పారావు సూచించారు. మండలంలోని వేంపాడు, చినదొడ్డిగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన సబ్జెక్ట్ స్కూల్ కాంప్లెక్స్ శిక్షణ తరగతులను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. శిక్షణ తరగతులు ఏ విధంగా జరుగుతున్నాయో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయులు పాఠ్యాంశ నైపుణ్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి బోధనోపకరణాల ద్వారా ఆసక్తికరమైన బోధన చేయాలన్నారు. శిక్షణ తరగతులలో రిసోర్స్ పర్సన్ లు చెప్పిన అంశాలను పరిగణనలోకి తీసుకుని తరగతి గదిలో విద్యార్థులకు బోధన చేయాలన్నారు. ఇంటరాక్టివ్ ప్యానల్ బోర్డులను బోధనకు తప్పనిసరిగా వినియోగించాలన్నారు. ఆయన వెంట మండల విద్యాశాఖాధికారులు కె.నరేష్, వేమగిరి నూకరాజు ఉన్నారు.

మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం

నక్కపల్లి మండలంలోని వేంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని బుధవారం డిప్యూటీ డిఇఓ పి అప్పారావు పరిశీలించారు.ప్రతిరోజు మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. పరిశుభ్రమైన వాతావరణంలో వంట చేయాలన్నారు .విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఆయన వెంట ఎంఈఓ వేమగిరి నూకరాజు, హెచ్ఎం ఉన్నారు .

మాట్లాడుతున్న అప్పారావు

వాహనదారులతో మాట్లాడుతున్న ఎస్ఐ

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి -కోటవురట్ల: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని స్థానిక ఎస్సై రమేష్ సూచించారు. బుధవారం వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ తప్పక కలిగి ఉండాలన్నారు. ట్రిపుల్ రైడింగ్ వల్ల జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గంగరాజు పాల్గొన్నారు.

గాయత్రీ దేవిని సత్కరిస్తున్న కవులు

గాయత్రీదేవికి బిరుదు ప్రదానం

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని ఉపమాక గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు, ప్రముఖ కవయిత్రి, వేదమాత, గాయత్రీదేవికి మధురకవనధుని బిరుదు ప్రదానం చేసి, కవులు, నిర్వాహకులు సత్కరించారు. ఈనెల 15,16 వ తేదీలలో శతాధిక శతక, ఉదాహరణలకావ్యాల ఆవిష్కరణ మహోత్సవం హైదరాబాద్లో అనంతచ్ఛందం సాహిత్య సమూహం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. గాయత్రీదేవి రచించిన శతకగాయత్రి అను గ్రంథము వేదమంత్రోచ్చారణల నడుమ ఘనంగా ఆవిష్కరించారు. శతకకవులు, కవయిత్రులు గాయత్రీదేవిని మధురకవన ధుని అనే బిరుదుతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా గాయత్రీదేవి మాట్లాడుతూ, తమ గురువులు తోపెల్ల వారికి రుణపడి ఉంటానన్నారు. గాయత్రి దేవిని బుధవారం ప్రత్యేకంగా గ్రామపెద్దలు అభినందనలు తెలియజేశారు .

విద్యార్థులు ప్రతిభకు పదును పెట్టాలి

మాట్లాడుతున్న ఎంఇఒ రామారావు

ప్రజాశక్తి-కోటవురట్ల:విద్యార్థులు అవకాశము ఉన్నంతలో ప్రతి టాలెంట్ టెస్టులో పాల్గొని ప్రతిభకు పదును పెట్టాలని ఎంఈఓ రామారావు సూచించారు. బుధవారం ప్రభుత్వ పాఠశాలలో సాహసం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్ పట్ల విద్యార్థులు దృష్టి సారించాలన్నారు. స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి దీపక్ మాట్లాడుతూ, ఆరవ తరగతి నుంచి నుంచి 10 వరకు చదువుకుంటున్న పిల్లలకు టాలెంట్ టెస్ట్ నిర్వహించి వారికి నగదు బహుమతి మొదటి ముగ్గురికి 10000, ప్రశంసాపత్రం అందజేస్తామని తెలిపారు. అదే విధంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు డిజిటల్ లైబ్రరీ సంస్థ నుంచి ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, కాళ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రాంబాబుకు ఘన సత్కారం

సత్కరిస్తున్న శివ దత్

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం యోగ గురువు దవరసింగి రాంబాబును జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్ ,నాయకులు ఘనంగా సత్కరించారు. ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా కర్ణాటక బీకేఎస్ అయ్యంగార్ మెమోరియల్ ట్రస్ట్ నిర్వహించిన నేషనల్ ఆన్లైన్ యోగా పోటీల్లో మండలంలోని ఉపమాక గ్రామానికి చెందిన దవరసింగి రాంబాబు ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. రాంబాబును జనసేన శ్రేణులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాము గణేష్ ,తదితరులు పాల్గొన్నారు.

కోతుల బెడద నుంచి పంటలను రక్షించాలి

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్:కోతల బెడద నుంచి పంటలను రక్షించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం , రైతు సంఘాల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వి వి ప్రసాద్ మాట్లాడుతూ, పొలాల్లో కోతులను రైతులు వాటిని బెదిరిస్తే తిరగబడి దాడి చేస్తున్నాయన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయం చాలా ఖర్చుతో కూడుకున్నదని, ఇలాంటి సందర్భంలో కోతులు వ్యవసాయాన్ని నాశనం చేయడంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు.అధికారులు కోతులను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. సిపిఎ అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ, అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా కార్యదర్శి రాము నాయుడు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు, మేకా సత్యనారాయణ, అర్జున రావు, ఫణీంద్ర పాల్గొన్నారు.

నిరసన చేపడుతున్న నాయకులు

విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం, టీచర్లు

రాష్ట్ర స్థాయి చిత్రలేఖన పోటీల్లో

గొడిచెర్ల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని గొడిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రభుత్వం ప్రతి ఏటా నిర్వహించే రాష్ట్రస్థాయి చిత్రలేఖన పరీక్షలు టిసి సి (టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్) ఫలితాలలో ప్రతిభ కనబరిచినట్లు ప్రధానోపాధ్యాయులు జి.అప్పారావు, డ్రాయింగ్ ఉపాధ్యాయులు నాగార్జున తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో జరిగిన రాష్ట్రస్థాయి చిత్రలేఖన పోటీల్లో 10వ తరగతి విద్యార్థి అంగిరెడ్డి నిఖిల్ సాయి సుధా, 9వ తరగతి విద్యార్థి జేని మోహన్‌కృష్ణ , గిడుతూరి గౌతమ్ బాలాజీలు పాల్గొని ప్రతిభ కనబరిచి ద్వితీయ శ్రేణిలో రాణించారని తెలిపారు. డ్రాయింగ్ ఉపాధ్యాయులు నాగార్జున ఈ పోటీ పరీక్షల నందు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించారన్నారు.పోటీ పరీక్షలు నందు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ,డ్రాయింగ్ ఉపాధ్యాయులు నాగార్జునను పలువురు అభినందించారు.

సీతారాం ఏచూరి సంస్మరణ సభలో మాట్లాడుతున్న ఎయు రిజిస్ట్రార్ ధనుంజయరావు

గొప్ప దార్శనికుడు.. సీతారాం ఏచూరి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి గొప్ప మేధావి, దార్శనికుడు అని పలువురు వక్తలు కొనియాడారు. ఏచూరి సంస్మరణ సభ ఆంధ్ర యూనివర్సిటీలోని టిఎల్ఎన్ సభ హాల్లో వర్శిటీ తెలుగు విభాగాధిపతి జర్ర అప్పారావు, డాక్టర్ పొన్నాడ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఎయు రిజిస్ట్రార్ ఇ.ఎన్.ధనుంజయరావు ముఖ్యఅతిథి హాజరయ్యారు. ఈ సభలో వక్తలు మాట్లాడుతూ సీతారాం ఏచూరి సిపిఎం ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించడమే కాకుండా భారత రాజ్యాంగ పీఠికలోని అంశాల రక్షకునిగా తన జీవితాన్ని ధారబోశారని తెలిపారు. సామ్యవాద దృష్టితో పాలన జరగాలని తుది వరకూ పోరాడారన్నారు. భారత ప్రజాస్వామ్యంలో ఇప్పుడు ఆయన లేని లోటు పూడ్చలేనిదన్నారు. విలువలు కోసం నిబద్ధతతో ఆయన సాగించిన నడక ఎందరికో ఆదర్శమని పేర్కొన్నారు. దేశ భవిత కోసం ఆయన వెల్లడించిన ఆలోచనల్ని వ్యతిరేకించడానికి ప్రత్యర్థి పార్టీలు కూడా సాహసించలేకపోయాయని తెలిపారు. చివరకు ఆయన శరీరాన్ని కూడా వైద్య విద్య పరిశోధనల నిమిత్తం ఎయిమ్స్ కు అప్పగించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.

యుక్త వయసులో జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ పదవికి రాజీనామా చేయాలని ఇందిరాగాంధీనే నిలదీసిన విద్యార్థి నాయకుడు సీతారాం ఏచూరి అని గుర్తు చేశారు. ప్రభుత్వం విశ్వవిద్యాలయాన్నే మూసేస్తే ఆయన నాయకత్వంలోనే 40 రోజులు ఆ వర్శిటీని నడపగలిగారని తెలిపారు. భారత సంకీర్ణ రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారన్నారు. కామన్ మినిమమ్ ప్రోగ్రామ్ అమల్లోకి రావడంలో ఆయన కృషి ఎంతో ఉందని తెలిపారు. రాజకీయాలకతీతంగా అందరి మెప్పు పొందిన గొప్ప వ్యక్తి అన్నారు. కార్యక్రమంలో ఆంధ్ర యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య నరసింహారావు, సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపల్ ఎంవి.రామరాజు, అంబేద్కర్ న్యాయ కళాశాల ప్రిన్సిపల్ కె.సీతామాణిక్యం, మాజీ విసి జార్జ్ విక్టర్, జువాలజీ విభాగాధిపతి మంజులత, పొలిటిక్స్ విభాగాధిపతి ప్రేమానందం, డాక్టర్ జెకెడి.ప్రసాద్, డాక్టర్ బి.గంగారావు తదితరులు పాల్గొని మాట్లాడారు.

21 నుంచి ఆయుర్వేద శిబిరం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఆయుర్వేద వైద్యులు డాక్టర్ ఉన్నికృష్ణన్ నాయర్ నాలుగు రోజులపాటు విశాఖలో అందుబాటులో ఉంటారని వైద్యరాజ్ ఔషధాలయ మేనేజర్ దినూప్ తెలిపారు. ఈ మేరకు పోస్టర్‌ను బుధవారం రామ్‌నగర్ కేంద్రంలో ఆవిష్కరించారు. ఈనెల 21, 22 తేదీలలో మురళీనగర్ కేంద్రంలోను, 23, 24 తేదీలలో రామ్ నగర్‌లోని వైద్యరాజ్ ఔషధాలయాలోనూ డాక్టర్ అందుబాటులో ఉంటారని తెలిపారు. దీర్ఘకాల రోగాలకు పంచకర్మ విధానం ద్వారా కేరళ ఆయుర్వేదాన్ని అందించనున్నట్లు చెప్పారు. డాక్టర్ అపాయింట్‌మెంట్ కోసం 7675861446, 9030568264 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

మోకాళ్లపై నర్సుల నిరసన

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : జిఒ 115ను రద్దు చేయాలని కోరుతూ కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు చేస్తున్న ఆం దోళన బుధవారం నాటికి 13వ రోజుకు చేరింది. ఇందులో భాగంగా కెజిహెచ్, విజెహెచ్, ఇఎన్‌టి, చెస్ట్ ఆసుపత్రి, విమ్స్ ఆసుపత్రుల ఎదుట మోకాళ్ళపై నిలుచుని నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. రెగ్యులర్ నోటిఫికేషన్ ఇచ్చి కాంట్రాక్ట్ లో ఉన్న వారందరినీ రెగ్యులర్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

బకాయి జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఏడాది కాలంగా పెండింగ్‌లో ఉన్న జీతాలు ఇవ్వాలని రైల్వే కాంట్రాక్ట్ కార్మికులు డిఆర్‌ఎం కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈస్ట్‌కోస్ట్ రైల్వే కాంట్రాక్ట్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన జరిగిన ధర్నాను ఉద్దేశించి, యూనియన్ గౌరవాధ్యక్షుడు బి.జగన్, ప్రధాన కార్యదర్శి ఒ.అప్పారావు మాట్లాడుతూ ఏడాదిగా జీతాలు ఇవ్వని కారణంగా, ఒక్కొక్క కార్మికుడికి కనీసం రూ.35 వేల నుంచి రూ. 70వేల వరకు సుమారు చెల్లించాల్సి ఉందన్నారు. మూడున్నర నెలలు జీతాలు (సుమారు రూ.3.5కోట్లు) ఇవ్వకుండా కాంట్రాక్టర్ వెళ్లిపోయారన్నారు. ఆ కాంట్రాక్టర్ ఫిక్స్‌డ్ డిపాజిట్ డిఆర్‌ఎం దగ్గర ఉంటుందని, ఆయన డిఆర్‌ఎం ఇవ్వలేదని తెలిపారు. లేబర్ కమిషనర్‌కు ఉత్తర్వులు ఇచ్చినా డిఆర్‌ఎం అమలు చేయటం లేదని ఆవేదన వెలిబుచ్చారు. డిఆర్‌ఎం, కాంట్రాక్టర్ కుమ్మక్కయి కార్మికుల జీతాలు ఇవ్వకుండా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోలేని, జీతాలు ఇవ్వలేని డిఆర్‌ఎం రాజీనామా చేయాలని, లేకుంటే డిఆర్‌ఎం విధానంపై పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేత శ్రీను పాల్గొన్నారు.

నిరసన చేపడుతున్న కార్మికులు, నాయకులు

అన్నక్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న స్పీకర్, కలెక్టర్

అన్న క్యాంటీన్ ప్రారంభం

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: పేదవాడికి పట్టెడు అన్నం పెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. బుధవారం నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ వద్ద ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ తో కలిపి స్పీకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నందమూరి తారక రామారావు ఇచ్చిన స్ఫూర్తితో పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో 200 పైగా అన్న క్యాంటీన్లలో ఐదు రూపాయలకే భోజనం పెడుతున్నారన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు, జిల్లా కలెక్టర్‌తో కలిసి అన్నా క్యాంటీన్‌లో భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పన్ బోడపాటి సుబ్బలక్ష్మి, ఆర్డీవో జయరాం, మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, చింతకాయల పద్మవతి, జడ్పిటిసి రమణమ్మ పాల్గొన్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలి

-నేడు వామపక్ష కార్పొరేటర్ల నిరసన

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని, ఈ అంశాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, కేంద్ర స్టీల్ మంత్రిని జివిఎంసిలోని అఖిలపక్ష పార్టీల కార్పొరేటర్లు కలిసేందుకు అవసరమగు తీర్మానం కోసం కౌన్సిల్ ఎజెండాగా పెట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, సిపిఎం కార్పొరేటర్లు గురువారం జివిఎంసి ప్రధాన కార్యాలయం ఎదుట నిరసన తెలపనున్నట్లు సిపిఎం, సిపిఐ ఫ్లోర్ లీడర్లు డాక్టర్ బి.గంగారావు, ఎజె.స్టాలిన్ మీడియాకు తెలిపారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ తీవ్ర సంక్షోభ స్థితికి నెట్టబడిందని, రేపోమాపో మూసివేత దిశగా సాగుతుందని పేర్కొన్నారు. మూడింటిలో రెండు బ్లాస్ట్ ఫర్నేస్‌లు మూసివేశారని, అనేక డిపార్టుమెంట్లు నిలిచిపోయాయని తెలిపారు. రోజుకు 21 వేల టన్నులు స్టీల్ ఉత్పత్తి చేయాల్సి ఉండగా నేడు 4 వేల టన్నులకి కుద్రతో దిగజార్చారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 24న జివిఎంసి కౌన్సిల్ సమావేశంలో విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని, తక్షణం రూ.5 వేల కోట్లు వర్కింగ్ కేపిటల్ మంజూరు చేయాలని, అప్పులపై 5 ఏళ్ళ మారిటోరియం విధించాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు, కేంద్ర స్టీల్ మంత్రి హెచ్‌డి కుమారస్వామిని జివిఎంసిలోని అఖిలపక్ష పార్టీల కార్పొరేటర్లు కలిసి చర్చించడం కోసం అవసరమగు తీర్మానానికి కౌన్సిల్లో ఎజెండాగా పెట్టాలని కోరుతూ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిని కౌన్సిల్లో ఎజెండాగా పెట్టాలని ఇప్పటికే తాము మేయర్‌కు రాతపూర్వకంగా ప్రతిపాదన చేసినట్లు తెలిపారు. తెలుగుదేశం, వైసిపి, జనసేన పార్టీల ఫ్లోర్ లీడర్లకు కూడా తమ ప్రతిపాదనకు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. కానీ ఇప్పటికీ కౌన్సిల్ ఎజెండాలో తమ ప్రతిపాదన రాలేదన్నారు. ఈ నేపథ్యంలో తక్షణం తమ ప్రతిపాదనను సప్లమెంటరీ ఎజండాల్లో పొందుపర్చాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. గురువారం ఉదయం 11 గంటలకు జివిఎంసి ప్రధాన కార్యాలయం గేటు ఎదుట నిరసన చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

నేటి నుంచి జాతీయ స్థాయి దివ్య కళా మేళా

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : వికలాంగులు, వికలాంగ కళాకారులు తయారు చేసిన వివిధ రకాల ఉత్పత్తుల ప్రదర్శన నిమిత్తం ఏర్పాటు చేస్తున్న జాతీయ స్థాయి దివ్య కళ మేళా విశాఖ వేదికగా 11 రోజుల పాటు జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఎయు హైస్కూల్ సమీపంలోని మెరైన్ గ్రౌండ్‌లో దేశ వ్యాప్తంగా వచ్చే కళాకారులు తయారుచేసిన ఉత్పత్తుల ప్రదర్శన ఉంటుందని చెప్పారు. 100 స్టాళ్ల ఏర్పాటు చేశామని, రాష్ట్రం నుంచి 10 స్టాళ్ల ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ నెల 19 నుంచి 29వ తేదీ వరకు జరిగే దివ్య కళా మేళా కార్యక్రమ వివరాలను కేంద్ర దివ్యాంగ సాధికారత విభాగం జాయింట్ సెక్రటరీ నవీన్ షాతో కలిసి బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ప్రతి రోజూ ఉదయం 9 నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రదర్శన ఉంటుందని తెలిపారు. జాతీయ స్థాయి దివ్య కళ మేళా గురువారం సాయంత్రం కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ మంత్రి వీరేంద్ర కుమార్, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రారంభిస్తారని తెలిపారు.

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు

శ్రీ ప్రకాష్ విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి -నక్కపల్లి:సిబిఎస్ఈ నిర్వహించిన కబడ్డీ పోటీల్లో శ్రీ ప్రకాష్ విద్యార్థులు సత్తా చాటి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు పాయకరావుపేట శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె. నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సిహెచ్.విజయ్ ప్రకాష్ తెలిపారు. ఈ నెల 14 నుండి 17 వరకు సిబిఎస్ఈ బోర్డు, ఎస్.ఆర్. విద్యానికేతన్, గద్వాల్‌లో నిర్వహించిన క్లస్టర్ -7 (ఆంధ్రా, తెలంగాణా) కబడ్డీ పోటీలలో శ్రీ ప్రకాష్ విద్యార్థులు అండర్ - 14,(పి. శివాజీ బృందం) అండర్ - 19 (ఎమ్.గణేష్ శివ సాయి రామ్ బృందం) బాలుర విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాలు సాధించారని తెలిపారు. అక్టోబర్ 17 నుండి 20 వ తేదీ వరకు సరస్వతి పబ్లిక్ స్కూల్, మీరట్, ఉత్తరప్రదేశ్ నందు జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని చెప్పారు. ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటివరకూ జరిగిన సిబిఎస్ఈ క్లస్టర్ -7(ఆంధ్రా తెలంగాణా) పోటీలలో తమ విద్యార్థులు ఇప్పటివరకూ 30 మంది బంగారు పతకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె. నరసింహా రావు, సంయుక్త కార్యదర్శి సిహెచ్.విజయ్ ప్రకాష్, ఉపాధ్యాయులు. విద్యార్థులు, తల్లిదండ్రులు, కోచ్ లక్ష్మణ్, చిన్నరాజు తదితరులు అభినందనలు తెలియచేసారు.

ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు